టాప్ న్యూస్

## మోదీ తీరు చూస్తే.. చిచ్చుబుడ్డి తుస్సుమంది



- షర్మిల సంచలన వ్యాఖ్యలు
- అమరావతికి మట్టి, సున్నమే ఇచ్చారన్న ఏపీసీసీ చీఫ్

02

## టైం పాస్ మీటింగ్‌లొద్దు!



- కొత్త చీఫ్‌ను జల్ది డిక్లేర్ చేయండి
- హైకమాండ్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ అల్టిమేటం

03

## కేసీఆర్ స్కీమ్‌లన్నీ స్కామ్‌లే



- దోపిడీ చేసిన వారిపై ఉక్కుపాదం
- ముక్కుపిండి తిరిగి డబ్బులు రికవరీ చేస్తాం
- మంత్రి సీతక్క వార్నింగ్

03

ANN తెలుగు

Follow: @ANNTELUGU

04-05-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 152 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



**కంది రామచంద్రారెడ్డి**


**వీకెండ్ అనాలసిస్**

కేంద్రం తీసుకున్న జనగణనలో కులగణన నిర్ణయంలో తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. కేంద్రం కులగణన నిర్వహణకు ఆమోదం తెలపడంతో, దీనిని కాంగ్రెస్ తమ విజయంగా భావిస్తోంది. రాహుల్ గాంధీ ఆలోచనలకు తెలంగాణలో రూపం ఇచ్చిన నాయకుడిగా రేవంత్‌ను ప్రశంసిస్తూ, కులగణన వంటి చరిత్రాత్మక నిర్ణయాల్లో రాష్ట్రం ముందంజలో ఉందని హైలైట్ చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రేవంత్‌పై చేస్తున్న విమర్శలను ఈ నిర్ణయం ద్వారా తిప్పికొడుతున్నారు. జాతీయ స్థాయిలో కులగణన చర్చలు రేవంత్‌కు అనుకూల వాతావరణాన్ని కల్పించాయని భావిస్తున్నారు. బీజేపీ నేత కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, గతంలో కులగణన జరపని కాంగ్రెస్ ఇప్పుడు ఘనత తీసుకోవడం అన్యాయమని అన్నారు. అయితే ఈ నిర్ణయం తెలంగాణలో కాంగ్రెస్‌కు బలాన్ని ఇస్తోందని, బీఆర్ఎస్, బీజేపీలకు రాజకీయంగా ఎదురుదెబ్బగా మారిందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

త్వరలో భారీ బహిరంగసభకు కాంగ్రెస్ సన్నాహాలు చేస్తోంది.

- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో



## నేడు నీట్ యూజీ పరీక్ష

190 పరీక్షా కేంద్రాల్లో 72507 పరీక్ష రాయనున్న విద్యార్థులు

వివరాలు 2లో



## బాలుడిపై లైంగిక దాడి

- దారుణానికి ఒడిగట్టిన 28 ఏళ్ల యువతి
- ఎవరికీ చెప్పవద్దని బాలుడిని బెదిరించిన వైనం
- జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో షాకింగ్ ఘటన
- యువతిపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసుల

వివరాలు 2లో



## విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

- విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

వివరాలు 2లో

## అవినీతి జరిగితే సహించం

- పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు
- నిజమైన అర్హులకు మాత్రమే ఈ పథకం
- తప్పు జరిగిందని తెలిస్తే బాధ్యులపై కఠిన చర్యలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వివరాలు 3లో



# ఎవ్వరినీ వదలం.. అంతం చేస్తాం

## ప్రధాని మోదీ సంచలన హెచ్చరిక

### పాకిస్థాన్ రౌండప్

### చక్రబంధంలో బిగిస్తున్న భారత్

### చుట్టూ కట్టడి.. ఇక మిగిలింది ముట్టడే

**మహా నెట్ వర్క్:** పాకిస్థాన్ కు ఇపుడు లబ్ డబ్ లబ్ డబ్ అంటోంది. భారత్ పాక్ ను బహుముఖ వ్యూహాలతో రౌండప్ చేసి చక్రబంధంలో బిగించింది. ఓ వైపు రోజుకో షాకింగ్ నిర్ణయం తీసుకుంటూ కట్టడి చేస్తూనే మరోవైపు హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నారు. యుద్ధం చేయడం కంటే యుద్ధం అతి భయంకరంగా జరగబోతోందంటూ భయపెట్టడమే అసలైన తంత్రంగా వ్యూహకర్తలు భావిస్తున్నారు. ఆ భయంతోనే పాకిస్థాన్ లో యుద్ధభయం తీవ్రమైంది. పాకిస్థాన్ మంత్రులే 24 గంటలు.. 36 గంటలు అంటూ అక్కడి ప్రజలను మరింత భయపెడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శనివారం పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ మరింత డోసు పెంచి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తప్పదని కీలక వ్యాఖ్యలు చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులతో పాటు వారికి మద్దతిచ్చిన వారిని కూడా అంతం చేస్తామని సంచలన ప్రకటన చేశారు.

మిగతా 2లో

### పాకిస్తాన్‌కు ఎదురుదెబ్బ

**బలూచిస్తాన్‌లో పట్టణాన్ని స్వాధీనం చేసుకున్న బీఎల్ఏ**

భారత్ - పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ దాయాది దేశానికి గట్టి షాక్ తగిలింది. అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్ సైన్యానికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ నుంచి ఊహించని ఎదురుదెబ్బతగిలింది. ముఖ్యంగా సహజ వనరులకు నిలయమైనప్పటికీ, అభివృద్ధికి నోచుకోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో వేర్పాటువాద తీవ్రవాదుల కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. దీంతో పాక్ లో అంతర్గత భద్రతా పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రభుత్వంపై, సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ తాజాగా సవాల్ విసిరింది. కీలకమైన మంగుచోర్ పట్టణాన్ని బీఎల్ఏ తాజాగా స్వాధీనం చేసుకుంది. ఈ ఘటన బలూచిస్తాన్‌లో భద్రతా పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో కళ్లకు కట్టింది. బీఎల్ఏకు చెందిన అత్యంత క్రూరమైన, ప్రత్యేక శిక్షణ పొందిన 'డెత్ స్క్వాడ్' బృందం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు సమాచారం. ఈ బృందం మంగుచోర్ పట్టణంలోకి చొచ్చుకెళ్లి, అక్కడ ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను, భద్రతా సంస్థల ప్రాంగణాలను తమ అదుపులోకి తీసుకుంది. ఇంతటితో ఆగకుండా, పట్టణంలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉన్నత స్థాయి సైనిక, ప్రభుత్వ అధికారులను సైతం బందీలుగా పట్టుకుంది.

# ఫ్యూచర్ సిటీలో ఈ-సిటీ

## వెయ్యి ఎకరాల్లో స్పెషల్ డెవలప్‌మెంట్

### 2500 మంది యువతకు ఉపాధి అవకాశాలు.. మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మహా:** ఫ్యూచర్ సిటీలో వెయ్యి ఎకరాల్లో ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ సిటీ(ఈ సిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్స(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్(తెలంగాణ) సంయుక్తంగా ముందుకు వచ్చాయి. సిరా నెట్ వర్క్స, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రి శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎలక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు. ఈ తరహా పరిశ్రమలు ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

మిగతా 2లో



## దంచికొట్టిన వాన

- కూలిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో రేకులు
- రానున్న మూడు రోజుల పాటు వర్షా లు

02

# చర్చకు సిద్ధమా?

## కాంగ్రెస్ చేసింది.. క్యాస్ట్ సర్వే మాత్రమే

- అది కూడా తూతూ మంత్రంగా చేశారు
- ముస్లింలను బీసీలలో కలపడం రాజ్యాంగ విరుద్ధం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రభుత్వం చేసింది కుల గణన కాదని, కేవలం కుల సర్వే మాత్రమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఆ క్యాస్ట్ సర్వే కూడా తూతూమంత్రంగా చేశారని విమర్శలు చేశారు. కుల గణనకు తాము వ్యతిరేకం కాదని, బీసీల్లో ముస్లింలను చేర్చొద్దని ఆయన డిమాండ్ చేశారు. శనివారం నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోదీ సారథ్యంలో సమగ్రమైన బీసీ కుల గణన చేపట్టబోతున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు తప్ప రూపాయికి చెల్లుబాటుకు పనికిరాని అడ్డమైన వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

మిగతా 2లో

# నల్గొండ ఐఎస్ఐ తీవ్రవాదుల అడ్డా!

## ఉగ్రవాదులకు సేఫ్ జోన్‌గా మారింది



- వామపక్ష తీవ్రవాదంతో కార్యకలాపాలు
- మదర్సాలపై ప్రభుత్వం ఎందుకు చర్యలేవీ?
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాట్ కామెంట్స్

02

## అసౌకర్యం కలుగొద్దు



- మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట భద్రత
- పోటీలపై రేపు సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ
- అధికారులకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు

వివరాలు 2లో

## కాంగ్రెస్ ఒత్తిడితో కులగణన



- ఇది రాహుల్ గాంధీ విజయం
- దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వివరాలు 3లో



# ఎవ్వరినీ వదలం.. అంతం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)
అంగోలా అధ్యక్షుడు జోవో మాన్యుయెల్ గొన్‌కాల్వ్స్ లౌరెంకోతో కలిసి ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని మోదీ అన్నారు. పెహల్గాం దాడిలో పాకిస్తాన్ ప్రమేయం ఉన్నట్లు స్పష్టంగా తేలిందని చెప్పారు. ఉగ్రవాదులు పాకిస్తాన్‌కి చెందిన వారని.. వారిలో ఒకరు పాక్ ఆర్మీలో పారా కమాండోగా పనిచేసినట్లు తేలిందని వెల్లడించారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఎవరినీ వదలిపెట్టబోమని తేల్చిచెప్పారు. భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల మధ్య మరోసారి ఉగ్రవాదులకు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.

**కట్టడి..ఇక ముట్టడే**

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల కిరాతక దాడి తరువాత భారత్ తగ్గేదెలే అన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఈ దాడికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం పలు నిర్ణయాలను తీసుకుంది. ఈ మారణహోమానికి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే కారణం కావడం వల్ల ఆ దేశంపై కఠిన ఆంక్షలకు దిగింది. పాకిస్తాన్ జాతీయులకు భారత వీసాలను నిలిపివేయడం, పాకిస్తాన్ హైకమిషన్‌లో సిబ్బందిని తగ్గించాలని ఆదేశించడం, అట్టారివాఘా బోర్డర్ చెక్‌పోస్ట్‌ను మూసివేయడం వంటి చర్యలను తీసుకుంటోంది. ఐక్యరాజ్య సమితి వంటి అత్యున్నత స్థాయి అంతర్జాతీయ వేదికలపైనా పాకిస్తాన్‌ను ఒంటరి చేసే ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ క్రమంలో మరో అడుగు ముందుకువేసింది భారత్. పాకిస్తాన్‌తో ఇప్పటివరకు అరకొరగా కొనసాగిన వాణిజ్య సంబంధాలను పూర్తిగా తెంచుకుంది. ఎగుమతిదిగుమతులను నిలిపివేసింది. ఇకపై ఆహార పదార్థాలు మొదలుకుని ఫార్మా వరకూ భారత్ నుంచి ఏ ఒక్క వస్తువు కూడా పాకిస్తాన్‌కు ఎగుమతి కాబోదు. కాటన్, కాఫీ, టీ, కొన్ని రకాల కూరగాయలు, వంటనూనె, మసాలా దినుసులు, ఆయిల్ సీడ్స్, పశువుల కోసం దానా, ప్లాస్టిక్ వస్తువులు, పాల ఉత్పత్తులు, ఫార్మాసూటికల్స్ ప్రొడక్ట్స్.. వంటివి పాకిస్తాన్ ఎగుమతి అవుతున్నాయి. వాటన్నింటినీ కూడా తక్షణమే నిలిపివేసింది భారత్. దీనికి ఇక్కడితో బ్రేకులు పడలేదు. మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. పాకిస్తాన్‌కు సంబంధించిన నౌకలకు భారత్‌లో నిలువనీడ లేకుండా చేసింది. ఇకపై దేశంలో ఉన్న ఏ ఒక్క పోర్టులో కూడా పాకిస్తాన్‌కు చెందిన ఏ నౌకకూ హాల్ట్ సౌకర్యం కల్పించకూడదని ఆదేశాలను జారీ చేసింది. వాటి రాకపోకలపై పూర్తిస్థాయి నిషేధాన్ని విధించింది. పాకిస్తాన్‌కు కేంద్రం మరో భారీ షాకిచ్చింది. పాక్‌కు పోస్టల్ సర్వీసులు నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. పార్శిల్స్, మెయిల్స్‌పై నిషేధం విధిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పాకిస్తాన్‌కు చెందిన వెబ్‌సైట్లను కూడా బ్యాన్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నది.

# అసౌకర్యం కలుగొద్దు

## మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ఠ భద్రత.. పోటీలపై రేపు సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ
## అధికారులకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు



**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు మిస్ వరల్డ్ పోటీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సూచించారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసుశాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను సైతం ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో శనివారం సచివాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన ఏర్పాట్ల పై సవివరమైన నివేదికను అందించాలన్నారు. విమానాశ్రయం, హోటల్స్, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి భద్రతను కల్పించాలన్నారు. పోటీదారుల కోసం సవివరమైన బుక్‌లెట్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో డీజిపి జితేందర్, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు నీట్ యూజీ పరీక్ష

## 190 పరీక్షా కేంద్రాల్లో 72507 పరీక్ష రాయనున్న విద్యార్థులు



**మహా :** నీట్ యూజీ పరీక్ష ఆదివారం జరుగనున్నది. రాష్ట్రంలో 190 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేయగా 72,507 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఈసారి మూడంచెల భద్రతను ఏర్పాటుచేస్తున్నట్లు చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావు వెల్లడించారు. శుక్రవారం సచివాలయం నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సీఎస్‌తో కలిసి నీట్, భూభారతి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష రాసే విద్యార్థులను ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతించనున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు.

### 6న అనురాగ్ వర్సిటీ ప్రవేశపరీక్ష

పోచారం మున్సిపాలిటీ వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష ఈనెల 6న నిర్వహిస్తున్నట్టు యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ మహీపతి శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా యూనివర్సిటీ ఈ పరీక్షను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ఈనెల 11న యూనివర్సిటీలో స్కాలర్‌షిప్ పరీక్ష ఉదయం 10గంటలకు ఉంటుందని వివరించారు. పరీక్షలో 1నుంచి 10వరకు ర్యాంకులు సాధించిన వారికి 100% స్కాలర్‌షిప్ ఇవ్వనున్నారు.

# ఫ్యూచర్ సిటీలో ఈ-సిటీ

## వెయ్యి ఎకరాల్లో స్పెషల్ డెవలప్‌మెంట్
## 2500 మంది యువతకు ఉపాధి అవకాశాలు
## మంత్రి శ్రీధర్ బాబు



(మొదటిపేజీ తరువాయి)
టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇలిస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు.

**యువతకు ఉద్యోగాలు..**

తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్స్, మల్టీ లేయర్ నెట్వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చర్చకు సిద్ధమా?




(మొదటిపేజీ తరువాయి)
తెలంగాణలో కుల గణన జరిగితే చర్చకు సిద్ధమని, తెలంగాణలో సెన్సెస్ చేపట్టకుండానే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జబ్బలు జరుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

**ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు..**

రేపు నితిన్ గడ్కరీ రాష్ట్రానికి రాబోతున్నారని, రాష్ట్రంలో రూ.5416 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించబోతున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. గతంలో అటల్ బిహారీ వాజ్ పేయ్ స్వర్ణ చతుర్భుజి పేరుతో రోడ్ల నిర్మాణం చేపడితే నవ్వుకున్నారని పేర్కొన్నారు. 2014లో తెలంగాణలో 2500 కిలో మీటర్ల జాతీయ రహదారులుంటే ఈ పదేండ్లలో 5200 కిలోమీటర్ల జాతీయ రహదారులు పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష 20 కోట్ల నిధులను కేవలం రోడ్ల నిర్మాణంపై ఖర్చు చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు అన్ని వైపులా అత్యాధునికంగా, అన్ని సౌకర్యాలతో జాతీయ రహదారులు రూపుదిద్దుకుంటున్నాయని, హైదరాబాద్, శ్రీశైలం మధ్య ఫోర్ లైన్ ఎలివేటెడ్ హైవే ప్రతిపాదనలో ఉందని వివరించారు. భూ సేకరణ కాకపోవడం వల్ల రహదారుల నిర్మాణం నత్తనడకన సాగుతోందన్నారు. జాతీయ రహదారులకు కావలసిన భూసేకరణ త్వరగా చేస్తే పనులు పూర్తవుతాయని తెలిపారు.

# దంచికొట్టిన వాన

## కూలిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో రేకులు..
## రానున్న మూడు రోజుల పాటు వర్షాలు




**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో వాన దంచి కొట్టింది. శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉప్పల్, చిలుకానగర్, కంటోన్మెంట్, బోడుప్పల్, మేడిపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. అలాగే సికింద్రాబాద్, బేగంపేట, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్, బాగ్ లింగంపల్లి, రాంనగర్, విద్యానగర్ ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అలాగే వాతావరణ శాఖ అంచనా వేసినట్లుగానే పలు జిల్లాల్లో వర్షం కురిసింది. మరోవైపు రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నేటి నుంచి మూడు వర్షాలు పడనున్నాయి. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**కూలిన రైల్వే టెర్మినల్‌లో రేకులు..**

గాలివాన బీభత్సానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో రేకులు కూలిపోయాయి. దక్షిణ భాగం వైపు కొత్తగా నిర్మించిన ప్రధాన ముఖద్వారం వద్ద రూఫింగ్ షీట్లు కింద పడిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం వల్ల ప్రధాన ముఖ ద్వారం పై కప్పు భాగాలు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రైల్వే పోలీసులు, స్టేషన్ సిబ్బంది ప్రయాణికులను అప్రమత్తం చేశారు.

# నల్గొండ ఐఎస్ఐ తీవ్రవాదుల అడ్డా!

## ఉగ్రవాదులకు సేఫ్ జోన్ గా మారింది
## వామపక్ష తీవ్రవాదంతో కార్యకలాపాలు
## మదర్సాలపై ప్రభుత్వం ఎందుకు చర్యలేవీ?
## మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాట్ కామెంట్స్



**నల్గొండ, మహా:** నల్గొండ జిల్లా రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. నల్గొండలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నల్గొండ అత్యంత సున్నితమైన జిల్లా అని, ఇక్కడ వామపక్ష తీవ్రవాదంతో పాటు ఐఎస్ఐ సంబంధిత కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయన్నారు. ఈ రెండు రకాల తీవ్రవాద శక్తులు బీజేపీ ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని, అయినప్పటికీ తమ పార్టీ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేస్తున్నారని చెప్పారు. ఇటీవల పహల్గామ్‌లో మతం పేరుతో హిందువుల పై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ, దేశంలో పరిస్థితులు ఎటు వైపు వెళ్తున్నాయో సమాజం ఆలోచించాలని అన్నారు. వివిధ పేర్లతో జిహాద్ జరుగుతోందని, మదర్సాల ద్వారా కూడా ఇలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయని వ్యాఖ్యానించారు. పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేస్తున్నట్లే జిల్లా కలెక్టర్, ఎస్పీలు మదర్సాలను కూడా తనిఖీ చేయాలని కోరారు. మదర్సాలలో ఎవరు నివసిస్తున్నారు, వారికి ఎలాంటి బోధనలు అందుతున్నాయనే విషయాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మదర్సాల వ్యవహారంపై కూడా దృష్టి సారించాలని సూచించారు.

**ఆ లెక్కల విషయంలో నిర్లక్ష్యం..**

నల్గొండ వంటి ప్రాంతాల్లో ఐఎస్ఐ ఉగ్రవాదులు నేరాలకు పాల్పడుతుంటే, జిల్లా అధికారులు మదర్సాలు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల లెక్కల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ అన్నారు. రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి పాలకులకు అనుకూలంగా పనిచేయడంలో విఫలమవుతోందని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, సదాశివపేట, కొమురవెల్లిలలో ఇటీవల ఆలయాల్లో జరిగిన ఘటనలను ప్రస్తావించారు. కొమురవెల్లి ఘటనలో మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి విగ్రహంపై మూత్ర విసర్జన చేశారని, జిన్నారం ఘటనలో కోతులు విగ్రహాన్ని పడేశాయని పోలీసులు చెప్పడాన్ని తప్పుబట్టారు. మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు కేవలం ఆలయాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని, మసీదులు, చర్చిలలో ఇలాంటి సంఘటనలు ఎందుకు జరగడం లేదని నిలదీశారు.



# విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత
## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టత కోసం ప్రత్యేక దృష్టి సారించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గుడిమల్కాపూర్‌లో హైదరాబాద్ 2వ ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, నిరుపేద విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించేందుకు ఇంటిగ్రెటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయనుందని తెలిపారు. నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వెనుకబడిన ముస్లిం విద్యార్థులకు ప్రభుత్వం చేయూత అందిస్తుందని, మైనార్టీ కమ్యూనిటీల్లో ఉన్నత వర్గాలు సైతం పేద ముస్లిం విద్యార్థులకు చేయూత అందించాలని కోరారు. అనంతరం ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్ అజీజ్, యూనిసెఫ్ చీఫ్ డాక్టర్ జీలేలం టాఫెస్సె, అబ్దుల్ ఖదీర్, జునైద్ బహెల్మి, జీనత్ ఇక్బాల్, రెహన్ సూరి, ఐజాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడిపై లైంగిక దాడి

## దారుణానికి ఒడిగట్టిన 28 ఏళ్ల యువతి

- ఎవరికీ చెప్పవద్దని బాలుడిని బెదిరించిన వైనం
- జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో షాకింగ్ ఘటన
- యువతిపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మైనర్ బాలుడిపై 28 ఏళ్ల యువతి లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంటి పక్కనే ఉండే బాలుడిపై 28 ఏళ్ల యువతి కన్నేసింది. మాటిమాటికి ఇంటికి పిలిపించుకొని అసభ్యంగా పవర్తించేదని బాధిత మైనర్ బాలుడు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటికి పిలిచి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిందని తెలిపాడు. అక్కడ జరిగిన విషయం బయటకు చెబితే.. రివర్స్‌లో అతడే రేప్ చేశాడని అందరికి చెబుతానని యువతి బాలుడికి వార్నింగ్ కూడా ఇచ్చింది. దీంతో బాలుడు ఈ విషయం ఎవరికీ చెప్పలేకపోయాడు. తాజాగా మరోసారి బాలుడిపై యువతి లైంగిక దాడి చేసింది. అలాగే అసభ్యకరమైన పనులు చేయాలని, ఆమెకు నచ్చినట్లు ఉండాలని బెదిరించడం ప్రారంభించింది. ఆ బాలుడు యువతి వేధింపులు తాళలేక విషయం తల్లిదండ్రులకు చెప్పాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు వెంటనే పోలీసులను ఆశ్రయించగా ఈ సంచలన ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కాగా బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు యువతిపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మోదీ తీరు చూస్తే.. చిచ్చుబుడ్డి తుస్సుమంది

## షర్మిల సంచలన వ్యాఖ్యలు.. అమరావతికి మట్టి, సున్నమే ఇచ్చారన్న ఏపీసీసీ చీఫ్




**అమరావతి, మహా:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే అయినప్పటికీ, ప్రధాని మోదీ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె ఆరోపించారు. "మోదీ తీరు చూస్తే చిచ్చుబుడ్డి తుస్సుమంది అనక తప్పదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 94(3) సెక్షన్ ప్రకారం నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. నూతన రాజధానిలో మౌలిక సదుపాయాలు కల్పన కేంద్రం కల్పించి ఇవ్వాల్సిందే. విభజన చట్టంలో కేంద్రం విధులేంటో ఇంత స్పష్టంగా పేర్కొంటే.. మరి ప్రధాని మోదీ గారు మనకు ఇస్తున్నది ఏమిటి? ఆనాడు 2015లో మట్టి కొట్టారు. నేడు సున్నం కొట్టి వెళ్ళారు. 10 ఏళ్ల క్రితం ఏం చెప్పి ఆంధ్రులకు తీరని ద్రోహం చేశారో.. నేడు అవే అబద్ధాలను అందంగా చెప్పి ఘరానా మోసం చేశారు. మళ్ళీ "అభివృద్ధి చేస్తాం, భుజాలు కలుపుతాం" అంటూ బూటకపు మాటలు చెప్పారు. 5 కోట్ల మంది కలల సౌధం అమరావతికి 2015 నుంచి అన్ని చేశామని పచ్చి అబద్ధాలు చెప్పారు. అన్ని ఇస్తే మాకు రాజధాని నిర్మాణం ఇంతవరకు ఎందుకు కాలేదు? అమరావతి నిర్మాణానికి ఖర్చయ్యే లక్ష కోట్లలో ఒక్క రూపాయి అయినా ప్రకటించారా? రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అని హామీ ఇచ్చారా? కనీసం అమరావతికి చట్టబద్ధత ఇస్తున్నామని చెప్పారా? పోనీ విభజన హామీలపై టైమ్ బాండ్ క్లారిటీ ఇచ్చారా? చంద్రబాబు గారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మోదీని నమ్మి మళ్ళీ మళ్ళీ మోసపోతున్నట్లు తెలుసుకోవాలి. ఏదో ఉద్ధరిస్తారని, కాసులు కురిపిస్తారని నమ్మి ఒకసారి రాత్రి గోతిలో పడ్డ చంద్రబాబు గారు.. మళ్ళీ మోదీని పిలిచి అదే గోతిలో పగలు పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం ? అని ఆమె అన్నారు.

# టైం పాస్ మీటింగ్‌లొద్దు!

## కొత్త చీఫ్‌ను జల్ది డిక్లేర్ చేయండి

## హైకమాండ్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ అల్టిమేటం



**హైదరాబాద్, మహా:** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ కొత్త ప్రెసిడెంట్ జల్ది డిక్లేర్ చేయండని ఆయన పార్టీ హైకమాండ్‌ను కోరారు. పార్టీలో టైం పాస్ మీటింగ్‌లతో తాము అలసిపోతున్నామని వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. మళ్లీ రేపు బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఇంకొక టైమ్ పాస్ మీటింగ్ నిర్వహిస్తున్నారట అంటూ ఆయన తాజా కామెంట్స్ చేయడం సంచలనంగా మారాయి. అయితే కొత్త బీజేపీ అధ్యక్షులు వస్తే అదే గ్రూపిజం చేస్తే పార్టీకి నష్టం కలగడం ఖాయమంటూ ఇది వరకు కూడా బహిరంగంగానే మాట్లాడారు. బీజేపీలో కొందరు నేతలు, ఎమ్మెల్యేల, ఎంపీల చేతులు కట్టేసి పక్కన పెట్టేయడం వల్లే ఇప్పుడీ పరిస్థితి వచ్చిందన్నారు. అలా కాకుండా బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలను ఫ్రీ హ్యాండ్ ఇస్తే ఖచ్చితంగా తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ కొత్త ప్రెసిడెంట్ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో రహస్య సమావేశాలు పెట్టకూడదన్నారు. బీజేపీ అంటే హిందుత్వ పార్టీ అని, ధర్మం గురించి పనిచేసే కార్యకర్తలను గుర్తించాలన్నారు. సీనియర్ అధికారులు, కార్యకర్తలను తొక్కేయడాన్ని గతంలో చూశామన్నారు. కొత్త బీజేపీ అధ్యక్షులు అలాంటివి జరుగకుండా చూడాలని కూడా అన్నారు.

# పత్రికా స్వేచ్ఛ సూచీలో భారత్‌కు 151వ స్థానం

## పొరుగుదేశాలు నేపాల్, శ్రీలంక, బంగ్లాల కంటే దిగువే..!

## మొదటి మూడు స్థానాల్లో నార్వే, ఎస్టోనియా, నెదర్లాండ్స్

## రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ ర్యాంకింగ్స్.. భారత్లోని మీడియా పరిస్థితిపై ఆందోళన



**మహా:** ఎప్పటిలాగే ఈ సారి కూడా ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచీలో భారత్ వెనకబడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా 180దేశాలలో భారత్ 151వ స్థానంలో ఉన్నది. ఇది పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, మాల్దీవుల కంటే దిగువ స్థానంలో ఉండటం గమనార్హం. మీడియా వాచాగ్ రిపోర్టర్స్ సాన్స్ ఫ్రాంటియర్స్ ఈ విషయాన్ని తెలిపింది. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ అని పిలవబడే ప్రభుత్వేతర సంస్థ 2002 నుంచి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచికను ప్రచురిస్తోంది. రాజకీయ, ఆర్థిక, శాసన, సామాజిక భద్రత అనే ఐదు సూచికల ఆధారంగా ఆయా దేశాలలో పత్రికా స్వేచ్ఛను అంచనా వేస్తోంది. దీని ప్రకారం.. 2024లో భారత ర్యాంకు 159గా, 2023లో 161గా ఉన్నది. ఈ సారి ర్యాంకు కాస్త మెరుగుపడినా.. అది ఆశించినంత స్థాయి కాదనేది విశ్లేషకుల అభిప్రాయం. పత్రికా స్వేచ్ఛా సూచీలో భారత ప్రదర్శన 'చాలా తీవ్రమైన' వర్గంలోనే ఉన్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వివరించింది. రాజకీయ దిగ్గజాల చేతుల్లో మీడియా యాజమాన్యం కేంద్రీకృతమై ఉన్న కారణంగా మీడియా బహుళత్వానికి ముప్పు వాటిల్లుతున్న దేశాల జాబితాలో భారత్ కూడా ఉన్నది. అలాగే, ప్రపంచ పత్రికా స్వేచ్ఛ స్థితిని మొదటిసారిగా క్లిష్ట పరిస్థితిలో ఉన్నట్టు సూచిక వర్గీకరించింది. ఆర్థిక ఒత్తిడే మీడియా బలహీనపడటానికి దోహదపడే ప్రధాన అంశమని సదరు సంస్థ వివరించింది. భారత్ పొరుగున ఉన్న దేశాలు పత్రికా స్వేచ్ఛలో మనకంటే మంచి స్థానాల్లోనే ఉండటం గమనార్హం. నేపాల్ (90వ స్థానం), మాల్దీవులు (104), శ్రీలంక (139), బంగ్లాదేశ్ (149)ల కంటే భారత్ దిగువ స్థానంలో ఉన్నది. భూటాన్ (152). పాకిస్తాన్(158), మయన్మార్ (169), ఆఫ్ఘనిస్తాన్ (175)లు భారత్ కంటే వెనుకబడి ఉన్నాయి. ఇక నార్వే, ఎస్టోనియా, నెదర్లాండ్స్ దేశాలు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా స్వేచ్ఛా పత్రికా వ్యవస్థ లేదని లేదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ ఎడిటోరియల్ డైరెక్టర్ అన్నే టోకాండే అన్నారు. వార్తా మాధ్యమాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నాణ్యమైన నివేదికలను ఫణంగా పెట్టి ప్రేక్షకులను ఆకర్షించే పోటీలోకి దిగుతాయనీ, వారిని దోపిడీ చేయటానికి ప్రయత్నించే సామ్రాజ్యవాదులు, ప్రభుత్వ అధికారులకు బలైపోవచ్చని బోకాండే చెప్పారు.

**అనధికారిక అత్యవసర పరిస్థితిలో భారత మీడియా**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిపోయిందన్నది విశ్లేషకుల అభిప్రాయం. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ కూడా ఇదే అభిప్రాయాన్ని తెలిపింది. 2014లో ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ మీడియా 'అనధికారిక అత్యవసర పరిస్థితి'లోకి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. బీజేపీ, మీడియాలో ఆధిపత్యం చెలాయించే పెద్ద కుటుంబాల మధ్య అద్భుతమైన సయోధ్యను రూపొందించిందని భారత్పై తన విభాగంలో వివరించటం గమనార్హం.

**అంబానీ, అదానీ రాక.. ప్రధాన స్రవంతి మీడియా బహుళత్వానికి ముగింపు**

భారత్కు చెందిన సంపన్న పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ 70కి పైగా మీడియా సంస్థలను కలిగి ఉన్నాడనీ, వాటిని కనీసం 80 కోట్ల మంది భారతీయులు అనుసరిస్తున్నారని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ సంస్థ నివేదిక పేర్కొన్నది. అంబానీని ప్రధాని మోడీకి మోడీకి 'సన్నిహిత స్నేహితుడు'గా అభివర్ణించింది. ఇక భారత్లోని ప్రముఖ ఆంగ్ల వార్తా ఛానెల్ ఎన్డీటీవీని, ఆదానీ చేజిక్కించుకున్న విషయాన్నీ ఇది. ప్రస్తావించింది. 2022లో ఆదానీ గ్రూపు ఎన్డీటీవీని కొనుగోలు చేయటం ప్రధాన స్రవంతి మీడియాలో బహుళత్వానికి ముగింపు'ని సూచిస్తుందని వివరించింది. ఆదానీ కూడా మోడీకి సన్నిహితుడిగా పరిగణించబడుతున్నాడని పేర్కొన్నది. 'గోడీ మీడియా' సంస్థల పెరుగుదల ఇక 'గోడీ మీడియా'గా పిలవబడే బీజేపీ. అనుకూల ప్రచారాన్ని చేసే మీడియా సంస్థలూ పెరిగాయని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ పేర్కొన్నది. మీడియా విషయంలో ప్రధాని మోడీ తీరునూ వివరించింది. "ప్రధాని పత్రికా సమావేశాలు నిర్వహించరు. తనకు అనుకూలంగా ఉండే. జర్నలిస్టులకు మాత్రమే ఇంటర్వ్యూలు ఇస్తారు. విధేయత చూపని వారిని తీవ్రంగా విమర్శిస్తారు. అని నివేదిక పేర్కొన్నది. ఇక మోడీ సర్కారును విమర్శించే భారతీయ జర్నలిస్టులు బీజేపీ అనుకూల వర్గాల ట్రోల్స్ ద్వారా వేధింపులను ఎదుర్కొన్నారని కూడా నివేదిక వివరించటం గమనార్హం.

# అవినీతి జరిగితే సహించం

## పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు.. నిజమైన అర్హులకు మాత్రమే ఈ పథకం

## తప్పు జరిగిందని తెలిస్తే బాధ్యులపై కఠిన చర్యలు.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, మహా:** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో అధికారులు బాధ్యతతో పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అయితే నిజమైన అర్హులకు మాత్రమే ఈ పథకం వర్తించాలని అధికారులను ఆయన సూచించారు. ఇందులో ఎక్కడా తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజనీర్లదేనని మంత్రి అన్నారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో అవుట్ సోర్సింగ్‌లో నియమితులై శిక్షణ పొందిన 350 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదోడి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తున్నామని, ఇలా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ ఏడాది రూ.22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో అవుట్ సోర్సింగ్‌లో ఎంపికైన అసిస్టెంట్ ఇంజనీర్లలో 45 శాతం మహిళలే ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి పొందిన ఇంజనీర్లు గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తప్పు జరిగిందని తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగితే ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని మంత్రి సూచించారు.

**మంత్రిగా తాను ఫోన్ చేసినా..**

పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి మండలంలోని ఓ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టామని అయితే కొన్ని ప్రాంతాల్లో 600 చ. అడుగులు దాటి నిర్మించుకుంటున్నారని అలాంటి వాటికి బిల్లులు హోల్డ్‌లో పెట్టామన్నారు. అయితే వీటిని పడగొట్టడం కంటే ప్రస్తుతానికి 600 చ. అడుగులు దాటి బేస్ మెంట్ పూర్తయిన ఇళ్లకు ఈ సారికి మినహాయింపు ఇచ్చి రూ. లక్ష రిలీజ్ చేస్తామని చెప్పారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు మించిన విస్తీర్ణంలో బేస్ మెంట్ వరకు పూర్తయిన ఇళ్లు దాదాపు 300 వరకు ఉన్నాయని వీటికి మినహాయింపు ఇస్తామన్నారు. అయితే ఇది కేవలం బేస్ మెంట్ వరకు మాత్రమే మినహాయింపు ఉంటుందని ఆపై జరిగే బ్రిక్స్ వర్క్ నిబంధనలకు అనుగుణంగా 400600 చ.అడుగులలోపు నిర్మిస్తే మిగతా బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చివరకు మంత్రిగా తాను ఫోన్ చేసినా ఫేజ్‌ల వారీగా వర్క్ పూర్తి కాకుండా బిల్లుల కోసం సిఫార్సు చేయవద్దని, ఇంజినీర్లు ఫేజ్ 1 నుంచి ఫేజ్ 4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలని సూచించారు.

# 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు

## రేవంత్ రెడ్డి ఢిల్లీకెళ్లి సాధించిందేమీ లేదు

## 42 సార్లు వెళ్లినా ఉపాధి పని దినాలు సగం తగ్గాయి

## మాజీ మంత్రి హరీశ్ రావు సెటైర్



**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై మాజీ మంత్రి హరీశ్ రావు సెటైరికల్ ట్వీట్ చేశారు. ఢిల్లీకి 42 సార్లు వెళ్లినా సాధించింది గుండు సున్నా అంటూ ఎద్దేవా చేశారు.. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ జరిగిందని, జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని, వారి జీవితాలతో ఆడుకుంటుందని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్రం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 202425లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు.

# రంగనాయక సాగర్ వద్ద విషాదం

## నీటిలో మునిగి ఇద్దరు మృతి




**సిద్దిపేట, మహా:** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రంగనాయక సాగర్ ప్రాజెక్టులో ఇద్దరు నీట మునిగి మృతి చెందారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. రంగనాయక సాగర్ రిజర్వాయర్‌ను చూడడానికి వరంగల్ నుంచి రెండు కుటుంబాలకు చెందిన 13 మంది వాహనాలలో వచ్చారు. ఇద్దరు పిల్లలు మిరాజ్ (15), యువతి, అర్బాస్ (15) యువకుడు నీటిలో ఆడుకుంటూ ఈత రాక ప్రమాద వశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యారు. కుటుంబ సభ్యుల కళ్ల ముందే పిల్లలు ఇద్దరు నీటిలో మునిగి మృతి చెందడం ఆ కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది. అనంతరం గజ ఈతగాళ్ల సాయంతో రిజర్వాయర్ నుంచి ఇద్దరి డెడ్ బాడీలు బయటకు తీశారు. ఘటనపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఒత్తిడితో కులగణన

## ఇది రాహుల్ గాంధీ విజయం

## దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం, మహా:** కాంగ్రెస్ ఒత్తిడి చేయడం వల్లే కేంద్రం కులగణన చేసేందుకు నిర్ణయించిందని, ఇది రాహుల్ గాంధీ సాధించిన విజయమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలోని మల్లన్నపాలెం గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తెలంగాణలో కులగణన చేసి దేశానికి రోల్ మోడల్‌గా నిలిచామన్నారు. ప్రభుత్వం నిర్ణయాల్లో కులగణనను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుల గణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నా.. పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడికి తలొగ్గి అందుకు ఒప్పుకుందని తెలిపారు. రాష్ట్రంలో తాము నిర్వహించిన కులగణనను ఇన్నాళ్లు అపహాస్యం చేసిన బీజేపీ ఇప్పుడు తమ దారిలోకి రావడం సంతోషకర పరిణామమని భట్టి విక్రమార్క తెలిపారు.

# హైదరాబాద్‌లో లార్వెన్ ఏఐ స్టూడియో ఏర్పాటు

## ప్రముఖ నిర్మాత దిల్ రాజు చొరవ

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం




**హైదరాబాద్, మహా:** తెలుగు చిత్ర పరిశ్రమలో సాంకేతిక వినియోగంలో మరో ముందడుగు పడింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన 'లార్వెన్ ఏఐ' స్టూడియోను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు శనివారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో లోగోను మరో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు దిగ్గజ దర్శకులు, ప్రముఖులు హాజరై దిల్ రాజుకు అభినందనలు తెలిపారు.

**టెక్నాలజీతో హైదరాబాద్‌కు మరింత పేరు: మంత్రి శ్రీధర్ బాబు**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దిల్ రాజుతో తనకు ఎప్పటినుంచో మంచి పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సినిమా నిర్మాణానికి జోడించాలనే బలమైన సంకల్పంతో దిల్ రాజు ఈ స్టూడియోను నెలకొల్పారని ప్రశంసించారు. "ఇక్కడ ప్రదర్శించిన కొన్ని వీడియోలతోనే లార్వెన్ ఏఐ స్టూడియో సామర్థ్యం ఏమిటో అర్థమవుతోంది. టెక్నాలజీ విషయంలో మనం ప్రపంచవ్యాప్తంగా లీడర్స్‌గా నిరూపించుకున్నాం. ఈ లార్వెన్ స్టూడియో మన తెలంగాణకు, హైదరాబాద్ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తెస్తుందని ఆశిస్తున్నాను" అని అన్నారు. కథను చెప్పడం దగ్గర నుంచి సినిమా పంపిణీ వరకు అన్ని దశల్లోనూ 'ఏఐ' సాంకేతికతను వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్‌తో పాటు తెలుగులో 'కల్కి' వంటి చిత్రాల బృందాలు ఇప్పటికే ఏఐను ఉపయోగించినట్లు గుర్తు చేశారు. చిత్ర పరిశ్రమలో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని, మార్పును స్వాగతించి ముందుకెళ్లేవారే నాయకులు అవుతారని మంత్రి అభిప్రాయపడ్డారు. దిల్ రాజు, ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

**సమయం, డబ్బు ఆదా అవుతుంది: నిర్మాత దిల్ రాజు**

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, సుమారు రెండేళ్ల క్రితమే 'ఏఐ' స్టూడియో ప్రారంభించాలనే ఆలోచన వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో 'క్వాంటమ్ ఏఐ' సంస్థను సంప్రదించి, సినిమా రంగంలో 'ఏఐ' వినియోగంపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు. "ప్రీ ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్స్ వంటి సినిమా నిర్మాణంలోని అన్ని విభాగాల్లోనూ ఇకపై 'ఏఐ' భాగం కానుంది. స్క్రిప్టు సిద్ధమైన తర్వాత ఏఐ సహాయంతో సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్స్‌తో పూర్తి సినిమాను ముందుగానే చూసుకునే అవకాశం ఉంటుంది. ఇదే మా ప్రధాన లక్ష్యం" అని దిల్ రాజు పేర్కొన్నారు. భవిష్యత్తులో 'ఏఐ' మరిన్ని మార్పులు తీసుకువస్తుందని, దీనివల్ల సినిమాల సక్సెస్ రేటు పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఏఐ' వాడకం ద్వారా దర్శకులు, రచయితలకు సమయం, నిర్మాతలకు డబ్బు ఆదా అవుతుందని, తద్వారా మరిన్ని మంచి చిత్రాలు నిర్మించే వీలు కలుగుతుందని ఆయన అన్నారు. 'ఏఐ' ఒక 'ఎమోషన్స్ లేని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)' అవుతుందని చమత్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకులు కె. రాఘవేంద్రరావు, సుకుమార్, నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి, బాబీ (కె.ఎస్. రవీంద్ర), మోహనకృష్ణ ఇంద్రగంటి, వి.వి. వినాయక్ తదితరులు పాల్గొని, తెలుగు సినిమాలో వస్తున్న ఈ సాంకేతిక మార్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

## కోడ్ వల్లే హైదరాబాద్‌లో బియ్యం పంపిణీ ఆలస్యం.. మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మహా:** దేశంలో మొదటి సారి ధనిక, పేద తేడా లేకుండా సన్న బియ్యం తినాలని తెలంగాణ ప్రభుత్వం ఉగాది పండుగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులిస్తామని, వారి కుటుంబ సభ్యులు పెరిగిన కొద్దీ కార్డుల్లో కావల్సిన మార్పులు కూడా చేస్తామని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సన్న బియ్యం పంపిణీ చేయలేకపోయామని, ఈ నెల 1వ తేదీ నుండి హైదరాబాద్ జిల్లాలోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, గత సర్కారు పదేళ్ల పాలనలో రేషన్ కార్డులు మంజూరీ చేయలేదని, కనీసం రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు కూడా చేయలేకపోయిందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజావాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని, బయట సన్న బియ్యం మార్కెట్‌లో 60 రూపాయలకు కేజీ బియ్యం ఉన్నాయని తెలిపారు. ఈ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ.500 లకే గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు వరికి రూ. 500 బోనస్ ఇవ్వటంతో పాటు కేవలం 14 నెలల పాలనలోనే దాదాపు 65 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మంత్రి పొన్నం వివరించారు. అనంతరం మంత్రి నారాయణ గూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్లు విజయారెడ్డి, మహా లక్ష్మి, అధికారులతో కలిసి భోజనం చేశారు.

# బియ్యం అమ్మితే కార్డు క్యాన్సిల్!

## రేషన్ కార్డుదారులకు హెచ్చరిక



**మంచిర్యాల, మహా:** రేషన్ బియ్యం అమ్ముకునే వారికి అధికారులు గట్టి షాక్ ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులపై ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. అయితే రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఉచితంగా తీసుకుని వాటిని అమ్ముకుంటున్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అచలాపూర్‌లో తనిఖీలు చేశారు. గ్రామంలో పలువురు రేషన్ కార్డులపై ఉచితంగా పొందిన సన్న బియ్యాన్ని కిలో రూ.16 చొప్పున 1.91 క్వింటాళ్లు మహేశ్ అనే వ్యక్తికి విక్రయించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. దీంతో అధికారులు 11 రేషన్ కార్డులు రద్దు చేశారు. బియ్యం రేషన్ బియ్యం అమ్మిన, కొన్న వారిపై చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# కేసీఆర్ స్కీమ్‌లన్నీ స్కామ్‌లే

- దోపిడీ చేసిన వారిపై ఉక్కుపాదం..
- ముక్కుపిండి తిరిగి డబ్బులు రికవరీ చేస్తాం..
- మంత్రి సీతక్క వార్నింగ్



**మహబూబాబాద్, మహా:** మాజీ మంత్రి కేసీఆర్ హయాంలో స్కీమ్‌లన్నీ స్కామ్‌లుగా మారాయని మంత్రి సీతక్క కామెంట్స్ చేశారు. తెలంగాణలో అవినీతి దోపిడీ చేసిన వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని బత్తులపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో స్కీముల పేరుతో భారీ స్కామ్‌లు జరిగాయని ఆరోపించారు. గొర్రెల పంపిణీ పథకం కింద పేదల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసిన వారిని ముక్కుపిండి తిరిగి ఆ డబ్బులు రికవరీ చేస్తాం అంటూ ఘాటుగా స్పందించారు. ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా, వినూత్నంగా అమలు చేయబోతోందని ఆమె స్పష్టం చేశారు. అలాంటి వారిని వదిలే ప్రసక్తే లేదని, ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న ప్రతీ ఒక్కరిని చట్టం ఎదుటకి తీసుకొస్తామని హెచ్చరించారు. అదే సమయంలో రామప్ప ఆలయం వరల్డ్ హెరిటేజ్‌గా గుర్తింపు పొందిన నేపథ్యంలో ప్రపంచ దేశాల నుంచి ప్రముఖులకు ఆహ్వానం పంపినట్లు కూడా వెల్లడించారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిద్దామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.


# దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

కేంద్రం తీసుకున్న జనగణనలో కులగణన నిర్ణయంలో తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. కేంద్రం కులగణన నిర్వహణకు ఆమోదం తెలపడంతో, దీనిని కాంగ్రెస్ తమ విజయంగా భావిస్తోంది. రాహుల్ గాంధీ ఆలోచనలకు తెలంగాణలో రూపం ఇచ్చిన నాయకుడిగా రేవంత్‌ను ప్రశంసిస్తూ, కులగణన వంటి చరిత్రాత్మక నిర్ణయాల్లో రాష్ట్రం ముందంజలో ఉందని హైలైట్ చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రేవంత్‌పై చేస్తున్న విమర్శలను ఈ నిర్ణయం ద్వారా తిప్పికొడుతున్నారు. జాతీయ స్థాయిలో కులగణన చర్చలు రేవంత్‌కు అనుకూల వాతావరణాన్ని కల్పించాయని భావిస్తున్నారు. బీజేపీ నేత కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, గతంలో కులగణన జరపని కాంగ్రెస్ ఇప్పుడు ఘనత తీసుకోవడం అన్యాయమని అన్నారు. అయితే ఈ నిర్ణయం తెలంగాణలో కాంగ్రెస్‌కు బలాన్ని ఇస్తోందని, బీఆర్ఎస్, బీజేపీలకు రాజకీయంగా ఎదురుదెబ్బగా మారిందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. త్వరలో భారీ బహిరంగసభకు కాంగ్రెస్ సన్నాహాలు చేస్తోంది.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్




> రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న "ఫ్యూచర్ సిటీ"లో వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా "ఎలెక్ట్రానిక్ సిటీ"(ఈ సిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ Duddilla Sridhar Babu తెలిపారు. రాష్ట్రంలో సంయుక్తంగా రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్వర్క్స(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్(తెలంగాణ) ప్రతినిధులతో ఆయన ఈరోజు సచివాలయంలో సమావేశమయ్యారు.

> ఎలెక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ఈ తరహా పరిశ్రమల ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. టైర్ -2, టైర్ -3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తామన్నారు.

> తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్స, మల్టీ లేయర్ నెట్వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడులతో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం కులగణన విషయంలో దేశవ్యాప్తంగా ఒక ఆదర్శంగా నిలిచింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి పట్టుదల, చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తాయి. తెలంగాణలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ఫలితాలు బీసీలు 56.33% , ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45% ఉన్నట్లు వెల్లడించాయి. ఈ సర్వే దేశంలో 1931 తర్వాత అత్యంత సమగ్రమైన కుల గణనగా పరిగణించబడుతోంది, దీనిని దేశవ్యాప్త జనగణనకు ఆదర్శంగా కేంద్రం గుర్తించింది. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో రేవంత్ రెడ్డి ఇమేజ్‌కు బూస్ట్ లభించింది. కులగణనను విజయవంతంగా నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లను 23% నుంచి 42%కి పెంచే బిల్లులను ఆమోదించడం వంటి చర్యలు రేవంత్ రెడ్డిని జాతీయ స్థాయిలో సామాజిక న్యాయవాదిగా నిలబెట్టాయి. కేంద్రం 2025 జనగణనలో కుల గణనను చేర్చాలని నిర్ణయించడంలో తెలంగాణ మోడల్ కీలక పాత్ర పోషించింది. రేవంత్ రెడ్డి ఈ విజయాన్ని రాహుల్ గాంధీ విజన్‌కు, తెలంగాణ ప్రభుత్వ కృషికి ఆపాదించారు.

**సూపర్ హిట్ పథకాలతో ప్రజల గుండెల్లో చోటు**

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి 17 నెలల పాలనలో అనేక జనాదరణ పథకాలను అమలు చేశారు. ఇందులో ప్రధానమైనది ఆర్టీసీలో ఉచిత బస్సు పథకం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రజల్లో బాగా ఆదరణ పొందింది. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రతి ఇంటికీ చేరువైంది. ఎస్సీ వర్గీకరణ జీవో ద్వారా ఎస్సీల దశాబ్దాల వర్గీకరణను అమలుచేసిన తొలి స్టేట్ గా తెలంగాణను నిలిపారు. భారీ పెట్టుబడుల సాధన తో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి పెట్టుబడుల బాటలు పరుస్తున్నారు. ఈ పథకాలు రేవంత్ రెడ్డి ఇమేజ్‌ను ప్రజల్లో, పార్టీలో బలోపేతం చేశాయి. సోషల్ మీడియాలో విపక్షాల నుంచి నెగిటివ్ ప్రచారం జరుగుతున్నప్పటికీ, గ్రౌండ్ స్థాయిలో రేవంత్ రెడ్డి పట్టు క్రమంగా బిగుస్తోంది. బీఆర్ఎస్, బీజేపీలు కుల గణన డేటాలో తప్పులను ఎత్తిచూపినప్పటికీ, కాంగ్రెస్ మంత్రులు ఈ సర్వే శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్వహించినట్లు సమర్థించారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ, కులగణన వంటి చర్యలు రేవంత్‌ను సామాజిక న్యాయ పోరాట యోధుడిగా నిలబెట్టాయి. రాష్ట్రంలోని 95,000 గణన యూనిట్లలో 96% జనాభాను కవర్ చేసిన ఈ సర్వే, రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా జరిగినట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి వర్కింగ్ కమిటీ కూడా తెలంగాణ మోడల్ ను అభినందించడం సీఎంకు ఉత్సాహాన్ని కలిగించేదే. ఓ వైపు బీఆర్ఎస్ సోషల్ మీడియా రేవంత్ కు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదంటూ ప్రతి రోజూ ప్రచారం చేస్తుంటే, అవన్నీ పనికిమాలిన ట్రాష్ అంటూ రాహుల్ గాంధీ రేవంత్ మోడల్ తెలంగాణ మోడల్ దేశమంతా అనుసరించాలని చెప్పడం ద్వారా తేటతెల్లమైంది. తెలంగాణ కులగణన దేశానికి ఒక బ్లూ ప్రింట్‌గా నిలిచింది. రేవంత్ రెడ్డి దూకుడైన నిర్ణయాలు, ప్రజాకర్షక పథకాలు ఆయన ఇమేజ్‌ను రాష్ట్ర, జాతీయ స్థాయిలో బలపరిచాయి. సోషల్ మీడియా విమర్శలు ఉన్నప్పటికీ, గ్రౌండ్ స్థాయిలో ప్రజల మద్దతు, పార్టీలో ఆయన స్థానం తిరుగులేని నాయకుడిగా నిలబెట్టాయి.

**పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ ఆక్రమించుకుంటుందా?**

భారత్ అధికారికంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత భూభాగమేనని చెబుతోంది. పార్లమెంట్ 1994లో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. పీవోకే భారతదేశానికి విడివడిన భాగమే. యుద్ధం ద్వారా భూభాగం ఆక్రమించుకోవడమైయితే, దానికి వ్యూహాత్మక, అంతర్జాతీయ ఒత్తిడులు ఉన్నాయ్. మోదీ సర్కార్ "పీవోకే మనదే" అనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చినా, నేరుగా సైనికంగా ఆక్రమించుకునే అవకాశాలపై ఇంకా స్పష్టత లేదు. పీవోకేను ఆక్రమించుకోవాలని, ఇందిర ఫార్ములాను అనుసరించి పాక్ ను రెండు ముక్కలు చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన డిమాండ్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పహల్గాం ప్రతీకారం తప్పదని మోదీ తరచూ హెచ్చరిస్తున్నారు. మోదీ సర్కార్ గతంలో సర్జికల్ స్ట్రైక్స్ (2016) మరియు ఎయిర్ స్ట్రైక్స్ (2019) చేసిన దృష్ట్యా ఇప్పుడు కూడా తీవ్ర ప్రతీకారం తీసుకునే సూచనలు ఉన్నాయని ప్రజలు నమ్ముతున్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ "రక్తానికి రక్తమే ప్రతిఫలం" అనే వ్యాఖ్యలతో ధీటుగా స్పందించారు. భద్రతా దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం, పాక్ మీద అంతర్జాతీయ ఒత్తిడిని పెంచడంతో మిలిటరీ ఆపరేషన్లు మొదలయ్యే అవకాశాలున్నాయి. దేశమంతా మోదీ వెంట నిలబడ్డా ఇంకా చర్యలకు వెనుకంజ ఏంటి అనే చర్చలున్నాయి. అయితే అంతర్జాతీయంగా భారత్ ఇమేజ్, యుద్ధానికి సంబంధించి ఆర్థిక, మానవ నష్టాలు కూడా పరిగణనలోకి తీసుకుని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు కనబడుతోంది. కానీ ప్రతీకారం తీర్చుకోవాలన్న వాంఛ భారతీయుల్లో బలంగా ఉంది. వరుసగా ఒత్తిడి పెంచుకుంటూ వెళ్తున్న భారత్ సరైన సమాధానం చెప్పాలని భారతీయులంతా కోరుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో రాజధాని అమరావతి డ్రీమ్ ఈసారి నెరవేరే సూచనలు కనబడుతున్నాయి. కేంద్రంలో బాబు అవసరం, మోదీ మద్దతు.. గత అనుభవాల నేపథ్యంలో బాబు జాగ్రత్తలతో ఈసారి నూతన నగర నిర్మాణం చకచకా సాగే అవకాశాలున్నాయి. మోదీ రీలాంచ్ కు రావడం, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణం జరగడంతో ఏపీ ప్రజల్లో కొత్త ఆశ కనబడుతోంది.

**సమావేశంలో టీజీఐసీసీ సీఈవో మధుసూదన్, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్వర్క్స ప్రతినిధులు చుయాన్, జాయ్ భట్టాచార్య, డౌగియాస్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్ సింగ్, గీతాంజలి సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.**

# రామ సేతు వంతెనపై వాకింగ్


## రామ సేతు వంతెన రామాయణంలో వర్ణించిన పురాతన నిర్మాణం

## రామ సేతు వంతెన భారత శ్రీలంక సాంస్కృతిక సంబంధాలకు చిహ్నం

**చెన్నై:** రామసేతు వంతెనపై కి.మీ నడిచి వెళ్లి దర్శించుకొనేలా ఆధ్మాత్మిక, సాంస్కృతిక పర్యటన అందించనున్నట్లు నాగపట్టణం నుంచి శ్రీలంకకు నౌకలు నడుపుతున్న 'శుభం' సంస్థ డైరెక్టర్ సుందరరాజన్ తెలిపారు. ఈ మేరకు నాగపట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... నాగపట్టణం నుంచి కాంగేశన్ హార్బర్‌కు ఫిబ్రవరి 22వ తేది నుంచి మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు ప్రయాణికుల నౌకా సేవలు ప్రారంభించామన్నారు. రామసేతు వంతెన, భారతదేశంలోని తమిళనాడులోని నాగపట్టణం నుంచి శ్రీలంకకు విస్తరించి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన నిర్మాణం. ఈ వంతెనపై 1 కిలోమీటరు నడిచే అవకాశాన్ని 'శుభం' సంస్థ అందిస్తోంది. ఈ సంస్థ డైరెక్టర్ సుందరరాజన్ మీడియాతో మాట్లాడుతూ, ఈ పర్యటన ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభవాన్ని పంచుతుందని తెలిపారు. నాగపట్టణం నుంచి శ్రీలంకలోని కాంగేశన్ హార్బర్‌కు నౌకా సేవలు నడుస్తున్నాయి. ఫిబ్రవరి 22, 2025 నుంచి మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. రామసేతు వంతెన రామాయణంలో వర్ణించిన పురాతన నిర్మాణంగా భక్తులు భావిస్తారు. ఈ వంతెనపై నడవడం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని, చారిత్రక అనుభూతిని కలిగిస్తుంది. 'శుభం' సంస్థ ఈ పర్యటనను సురక్షితంగా, సౌకర్యవంతంగా నిర్వహిస్తోంది. నౌకలో ప్రయాణించే సమయంలో సముద్రంలో అందమైన దృశ్యాలను ఆస్వాదించవచ్చు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలంకలోని కొన్ని పవిత్ర స్థలాలను కూడా సందర్శించే అవకాశం ఉంది. జూన్ 2025 మొదటి వారం నుంచి కొత్త నౌకను ప్రవేశపెట్టనున్నారు. ఈ కొత్త నౌక 250 మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ నౌకతో శ్రీలంకకు కేవలం మూడు గంటల్లో చేరుకోవచ్చు. ఈ సేవలు పర్యటనను మరింత సులభతరం చేస్తాయి. రామసేతు వంతెన భారతశ్రీలంక సాంస్కృతిక సంబంధాలకు చిహ్నంగా నిలుస్తుంది. ఈ పర్యటన భక్తులకు, చరిత్ర ప్రియులకు గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. సుందరరాజన్ మాటల్లో, ఈ సేవలు పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తాయి. ఈ పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు 'శుభం' సంస్థ వెబ్‌సైట్‌లో లభిస్తాయి. రామసేతు పర్యటన భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిచెప్పే అవకాశంగా నిలుస్తుంది.

### టూరిజం ప్యాకేజీ ఇలా...

నౌకలో ప్రయాణికులు 22 కిలోల వరకు లగేజీ తీసుకెళ్లేందుకు అనుమతించామని తెలిపారు. ప్రారంభంలో రూ.9,200లుగా నిర్ణయించిన ఛార్జీ, అనంతరం రూ.8,500లకు తగ్గించగా, ప్రస్తుతం మరో రూ.500 తగ్గించి రూ.8వేలు వసూలుచేస్తున్నామన్నారు. అలాగే, పర్యాటకులను ఆకట్టుకొనేలా సరికొత్త పర్యాటక రాయితీ అందిస్తున్నామని తెలిపారు. ఆ ప్రకారం, రూ.15,000 ప్యాకేజీలో రెండువైపులా ఛార్జీలు, వాహనం, మూడు రాత్రుల బస వసతితో అందిస్తున్నామన్నారు. మరో ప్యాకేజీలో... శ్రీలంకలో ఐదు రాత్రులు, ఆరు రోజు లు బస, ఆహారం, వాహనం తదితరాలకు ఒక వ్యక్తికి రూ.30,000 ఛార్జీ నిర్ణయించామన్నారు. ఈ ప్యాకేజీలో ముఖ్యాంశంగా రామసేత వంతెనపై గంటసేపు నడక, రామాయణంతో సంబంధాలున్న సీతావనం, అశోక వనం, రావణుడి గుహలు, ప్రసిద్ధిచెందిన ప్రాచీన ఆలయాలు, పురాణ ప్రాంతాలు తదితరాలను వీక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇక, పాఠశాల విద్యార్థులకు టిక్కెట్టు ధరలో 10 శాతం రాయితీ, వారితో వెళ్లే ఒక ఉపాధ్యాయుడికి ఉచిత టిక్కెట్ ఇవ్వనున్నామన్నారు.



**రచనలకు ఆహ్వానం**

ప్రతిరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# ఎర్లీ బర్డ్ స్కీంను సద్వినియోగం చేసుకోండి

## నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ మహా;** ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడవ తేదీ వరకు గడువు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5% రిబేట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ ద్వారా ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ పొందవచ్చునని, ఇప్పటివరకు బల్దియా వ్యాప్తంగా 25 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. ఇంక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని కోరారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించు గడువు నేటితో ముగుస్తుందని, ఇప్పటివరకు 30,500 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణకు 170 కోట్ల రూపాయల ఫీజు చెల్లించారని తెలిపారు. అధికారులు ఫీజులు చెల్లించిన వారికి త్వరితంగా క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు జారీ చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శుక్రవారం హైదరాబాద్లో హీట్ వేవ్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఆక్షన్ ప్లాన్ విడుదల చేసి ఆదేశించిన విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. వేసవిలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని మేయర్ అధికారులను కోరారు. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పుల దృష్ట్యా ఇప్పటికే నగరవ్యాప్తంగా చలివేంద్రాలు, ముఖ్య కూడళ్ల వద్ద గ్రీన్ షెడ్లు బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడుగా కుక్కలకు, పక్షులకు నీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక ఉష్ణోగ్రత వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అందుకుగాను కమర్షియల్ కాంప్లెక్స్ సెల్లార్లలో నిర్మాణాలు లేకుండా చూడాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని, ఈ అంశాలపై నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యంగా టపాకాయలు తయారు కేంద్రాల వద్ద, ఎక్కువ గన్నీ బ్యాగులు ఉన్నచోట్ల, ప్లాస్టిక్ సామాగ్రి అధికంగా ఉన్న ప్రాంతాల్లో నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి రెడ్ మార్క్ స్టిక్కర్ వేసి వర్షాకాలానికి ముందే ఆయా శిథిలావస్థకు చేరుకున్న గృహాలను తొలగించేలా ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి చర్యలు తీసుకోవాలని డిఎఫ్ ఓ ను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ సమన్వయంతో ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్లీ బర్ద్ ద్వారా పన్ను పై 5 శాతం రిబేట్ అవకాశం ఈ నెల 7వ తేదీతో ముగిస్తున్నందున ఆస్తి పన్ను చెల్లింపుదారులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్, డీఎఫ్ఓ శంకర్ లింగం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ నిఘాలో నీట్ ప్రవేశ పరీక్ష

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్,/(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ..పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, 1 పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.


# మందుబాబులకు అడ్డాగా రైతు వేదిక

## అధికారులు స్పందించాలని రైతుల డిమాండ్




**మేళ్ళచెరువు,మహా:** హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెంగ్రామంలోని రైతు వేదిక మందు బాబులకు అడ్డాగా మారింది. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న పట్టించుకోని అధికారులు.ఈ విషయంపై గ్రామస్తులు రైతులకు ఉపయోగపడవలసిన రైతు వేదిక కనీసం రైతులకు ఎటువంటి లాభం చేకూరక లక్షల ఖర్చుపెట్టి కట్టించిన రైతు వేదిక మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.మందుబాబులకు అడ్డగా మారి పట్టపగలు మద్యం సేవిస్తూ ఇష్టానుసారంగా రైతు వేదికను స్వలాభాలకు వాడుకుంటున్నారని వాపోతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి రైతులు కు ఉపయోగపడే విధంగా రైతు వేదికను అందుబాటులో ఉంచవలసిందిగా రైతులు కోరుతున్నారు.

# ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**వరంగల్ మహా;** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెన్నారం గ్రామంలో వర్ధన్నపేట మండలం , వడ్లకొండ గ్రామం పర్వతగిరి మండలాల్లో పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని సూచించారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేలా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలని అలాగే సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందిస్తూ ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానా లు ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం నిర్మించారని ఇందుకు సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# ఆమనగల్లులో కురిసిన వర్షం తడిసిన ధాన్యం

## శ్రీశైలం హైవేపై రైతుల ధర్నా.. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనాలి

### ప్రతి పిఎసిఎస్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.. రైతుల పక్షాన బిఆర్ఎస్ ప్రత్యానాయక్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** కురిసిన ఆకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని, ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఆమనగల్ పట్టణంలో కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డులో ఉన్న వడ్లు మొత్తం తడిసి ముద్దయిన సందర్భంగా రైతులు శ్రీశైలం నేషనల్ హైవే 765 ధర్నా చేపట్టడంతో వారికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పత్యానాయక్ ధర్నాలో పాల్గొని రహదారిని దిగ్బంధనం చేయడం జరిగింది. పత్యానాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 500 రూపాయలు బోనస్ ఇచ్చి, ప్రతి రైతుకి వర్షం వచ్చినప్పుడు ధాన్యంపై కప్పుకోనికి పడాలు అందించాలి. ప్రతి పిఎసిఎస్ సెంటర్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఏ విధంగా రైతులను ఆదుకుందో అదేవిధంగా విధంగా రైతులను ఆదుకొని తడిసిన ధాన్యాన్ని కొని రైతులకు న్యాయం చేయాలని సూచించారు. వర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజ కొని రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున పత్యానాయక్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ ధర్నాలో పోలీసులకు రైతులకు మధ్య తోపులాట జరిగింది. పలువురు రైతులను బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, వరికుప్పల గణేష్, జంతుక శివ, వెంకటేష్, లండం యాదయ్య, గణేష్ నాయక్, రాజు, ధర్మ, సోమల, వస్య, బుజ్జి, శారద, శిరోలి, మారోని, యాదమ్మ, జంగయ్య, రాములు, నరేష్, రమేష్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మరోసారి మానవత్వం చాటుకున్న మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి

**కరీంనగర్, మహా:** తమ తండ్రిని బ్రతికించుకోవడానికి ఇద్దరు చిన్నారులు పడుతున్న కష్టం చూసి చలించి పోయిన జయపాల్ రెడ్డి వారికీ 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి గొప్ప మనసును చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా శంకర పట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ మల్టీపుల్ ఆర్గన్ ఫెయిల్యూర్ తో 12 సంవత్సరాల నుండి మంచానికే పరిమితం అయ్యాడు. ఆయన ఆరోగ్యం కోసం ఇళ్లు, బంగారం అమ్మి 15 లక్షలు ఆసుపత్రిలో ఖర్చు చేసారు. అప్పుల పాలు అయి డబ్బులు కట్టకపోవడం తో ఫైనాన్స్ వారు వారి ఇంటిని జప్తు చేయడం జరిగింది. దీంతో లక్ష్మి నారాయణ భార్య మమత, ఇద్దరు ఆడ పిల్లలు ప్రవస్తి, ప్రశస్తి రోడ్డున పడ్డారు. ప్రస్తుతం ఆ నలుగురు కరీంనగర్ కిసాన్ నగర్ లోని ఓ చిన్న రేకుల షెడ్డులో తల దాచుకుంటున్నారు. ప్రస్తుతం లక్ష్మి నారాయణ పరిస్థితి విషమంగా మారింది. చేతిలో చిల్లి గవ్వ లేదు. వారి బాధ తెలుసుకున్న కొత్త జయపాల్ రెడ్డి ఆ కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు కొత్త జయపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేలను కలిసిన తమను పట్టించుకోలేదని, కానీ కొత్త జయపాల్ రెడ్డి మమ్మల్ని గుర్తించి సహాయం చేయడం పుట్టెడు దుఃఖం లో ఉన్న మాకు సంతృప్తి నిచ్చిందన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా పనిచేస్తాం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మహా :** రాజేంద్రనగర్ బండ్లగూడ మున్సిపాలిటీ పరిధిలోని శివ సాయి నగర్ తిరుమల హిల్స్ కాలనీ వాసులకు ఒక కోటి 30 లక్షల రూపాయలు పనులు మంజూరు అయిన కాపీని బండ్లగుడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్ లకు శనివారం తన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ప్రకాష్ గౌడ్ ని కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. బీసీ రిజర్వేషన్ కోసం చేస్తున్న కృషిని కాలనీవాసులు కొనియాడారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ వాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా తన వంతు కృషి చేస్తు అభివృద్ధి పనులకు సహకరిస్తామన్నారు బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే, రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ ని కలిసామన్నారు. కార్యక్రమంలో తిరుమల హిల్స్ ప్రెసిడెంట్ నల్లగొప్పుల హరీష్ గౌడ్, రాంప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్ రాజారాం, కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవనిలాంటిది: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, మహా :** శంషాబద్ మండలం నర్కూడ గ్రామానికి చెందిన పద్మ పయల మల్లేష్ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక భారంతో సతమతమవుతు చికిత్స పొందుతున్న మల్లేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిఎంఆర్ ఎల్ఓసి క్రింద 2.50.000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్, నిరటి శేఖర్,గుండాల విశ్వనాథం, శ్రీనివాస్, పర్వతం ప్రభు, నరసింహ, పయల మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని సర్వ రెడ్డి జంక్షన్ శివరాంపల్లి లో 16 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ అర్చన జయ ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి వైపు పయనిస్తుంది, అభివృద్ధిని గమనించి మిగిలిన పనులను డివిజన్ నాయకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, శంకర్, ప్రభాకర్, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ కు చేయూతని అందించిన. రాజేంద్రనగర్ జర్నలిస్ట్ సంఘం నాయకులు.**

కేశంపేట్ మండలం పుట్టగొని గూడలో సీనియర్ పాత్రికేయులు దర్శనాల ఇంద్రసేనకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తమ వంతు సహాయంగా రాజేంద్రనగర్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.25 వేలు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. భవిష్యత్తులో ఇంద్రసేనకు ఆర్థికంగా అండగా ఉంటామని జర్నలిస్టు మిత్రులు ఇంద్రసేనకు హామీ ఇచ్చారు. ఇల్లు పూర్తిఅయ్యే వరకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసాగా ఉంటామన్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య ,మెక్కొండ ప్రేమ్ రాజ్,బుడిగెల బాబురావు,వర్కాల చందు,గద్దె యాదగిరి,కోరని మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీలు

## సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్

**రాజేంద్రనగర్, మహా :** వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంబడి ఉంచుకోవాలి. తనిఖీలో భాగంగా ఎప్పుడైనా పోలీసులు వాహనలకు సంబంధించిన ధ్రువపత్రాలను తనిఖీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు వాహనాలకు ఎలాంటి పత్రాలు లేకుండా ప్రయాణాలు సాగిస్తున్న వాహనాలను సీజ్ చేసామని పోలీసులు హెచ్చరించారు.

# నేడు తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ఎమ్మెల్యే

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** నేడు తుర్కయంజాల్ మున్సిపాలిటీలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జై బాపు.. జై బీమ్.. జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగం పట్ల వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు.



# మంత్రులకు పూల మొక్కతో స్వాగతం పలికిన మేయర్

**వరంగల్ మహా;** ఉమ్మడి వరంగల్ జిల్లాలో శనివారం సాగునీటిపారుదల, ధాన్యం కొనుగోలు, భద్రకాళి చెరువు పునరుద్ధరణ, తదితర అభివృద్ధి పనుల పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించుటకు హనుమకొండ జిల్లాలోని దేవన్నపేట కు చేరుకున్న నేపధ్యంలో హెలిప్యాడ్ వద్ద మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పూల మొక్కలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం, మహా :** నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలల్లో 105 మంది మొత్తం 345 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి సూచించారు. 4వ తేది మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దనితెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ముందుగానే నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ ఫోటో) తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న,పర్యవేక్షక అధికారులు ఆర్ శ్రీధర్, బి.బాలు నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



# అకాల వర్షా లకు భారీగా పంటల నష్టం

### ప్రభుత్వం పంట నష్టాన్ని భరిస్తుంది కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంట నష్టపోయిన రైతుల ఆందోళన

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** అకాల వర్షానికి భారీగా నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని కడ్తాల మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో శుక్రవారం కురిసిన వడగళ్ల వానకు దెబ్బతిన్న వరి పంటలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అధికారులు, రైతులతో కలిసిపర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందజేస్తుందని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఎంత మేరకు వర్ష ప్రభావం వల్ల పంట నష్టం జరిగిందో తెలుసుకోవాలని అధికారులను ఆయన ఆదేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు, రైతులు పాల్గొన్నారు

# వేసవిలో చలివేంద్రాలు చాలా ముఖ్యం

## డివిజన్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కార్పొరేటర్

**వరంగల్ మహా:** ఇటీవల ఉష్ణోగ్రతలు తీవ్రతరమైన వేళ ప్రజల దాహాన్ని తీర్చేందుకు గాను వరంగల్ నగరంలోని 28 డివిజన్ పిన్నవారి వీధిలో అత్యంత రద్దిగా ఉండే ప్రాంతంలో వ్యాపారం కోసం వచ్చే బాటసారుల కోసం చల్లని మంచినీటిని అందించడం కోసం స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతులు చలివేంద్రం ఏర్పాటు చేసి శనివారం వారి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గందె తలాంక్ భువన్, కొత్తపెల్లి రాజేష్, కళ్యాణ్, ఉపుల అనిల్, తంగేల పెల్లి శ్రీనివాస్, ఇంద్ర, విహారి, అఖిల్, రాము, శివ, పాల్గొన్నారు.



# మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఎస్పీ సూచన

## బండ్లు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు పేరెంట్స్ కు కౌన్సిలింగ్

**ఆదిలాబాద్ మహా :** 18 సంవత్సరముల లోపు పిల్లలు మైనర్లు వాహనాలు నడప రాదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా డ్రైవింగ్ చేసి పట్టబడిన మైనర్ల తల్లిదండ్రులకు శనివారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. మైనర్స్ డ్రైవింగ్ చేయడం నేరమని, చట్టరీత్యా ఇకనుండి కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు తల్లిదండ్రులపై కూడా కేసులు పెడతామని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవడానికి తగిన సహాయం అందజేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 295 మైనర్లు వాహనాలతో పట్టుబడ్డారని, 295 వాహనాలను సీజ్ చేసామన్నారు, కౌన్సిలింగ్ అనంతరం సీజ్ చేసిన వాహనాలను పిల్లల తల్లిదండ్రులకు అప్పగించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా లైసెన్సును కలిగి ఉండాలని లైసెన్సు తీసుకునే క్రమంలో రోడ్డు నియమాలను నిబంధనలను నేర్చుకొని లైసెన్స్ ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు సిహెచ్ కరుణాకర్, ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, బి శ్రీపాల్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ సమస్థగత నిర్మాణ, సన్నాహక సమావేశం

## పాల్గొన్న వరంగల్ ఎంపీ, ఎమ్మెల్యేలు.. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ కు రెండు కళ్లు

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ కు లేదు.. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ, మహా;** హనుమకొండ జిల్లాలోని హంటర్ రోడ్డు సిఎస్ ఆర్ గార్డెన్స్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమస్థగత నిర్మాణ, సన్నహక సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ మాట్లాడుతూ....**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటావని అన్నారు. దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పాలనలో పరిష్కరించుకుంటున్నామని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని తెలిపారు. వరంగల్ జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల మామునూరు ఎయిర్పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందని ఎంపీ డా.కడియం కావ్య తెలియజేసారు. బీఆర్ఎస్ రజతోత్సవాల పేరుతో ప్రజలను మభ్య పెట్టాలని చూసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ కు లేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీగెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఎంపీ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా అబ్జర్వర్ లు రవిచందర్, అమిర్ అలీ ఖాన్, హనుమకొండ జిల్లా అబ్జర్వర్లు వినయ్ రెడ్డి, అషుఖ్ అహ్మద్, టేస్కాబ్ చైర్మన్ మారినేని రవీందర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

## ఎండలు, వడగాలుల నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మహా:** జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటనలో సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచి నీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలనీ అన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలనీ అన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్టవచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి (104 డిగ్రీలఫారన్ హీట్) మెదడు మీద ప్రభావం చూపుతుందని, తెలిపారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక్షంగా అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. దూర ప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరువాత చేయాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచి నీరు తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి తీసుకువెళ్లాలని, చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు అలాగే చేస్తూ ఉండాలని సూచించారు. అధికారులు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటివి సరఫరా చేయాలని కోరారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడలి అని అన్నారు . బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు

# వడ్లు కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు

## ఇబ్రహీంపట్నం డీసీఎంఎస్ కేంద్రంలో రైతుల పడిగాపులు

### తేమ శాతం, లేబర్ కొరత, బస్తాల కొరత, లారీల లేమి పేరుతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల షరతులు

### కొర్రీలు లేకుండా వడ్లు కొనాలని గగ్గోలు పెడుతున్న రైతులు





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని డీసీఎంఎస్ వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్ల కుప్పలు వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. వడ్లు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తేమ శాతం, లేబర్, బస్తాల కొరత, లారీల లేమి పేరుతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తాత్సారం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పలు కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పల వద్ద గత వారం రోజులుగా పలు గ్రామాల రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇబ్రహీంపట్నం చుట్టుపక్కల గ్రామాల నుండి వడ్లు కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని రైతులు రాగా మొదట తేమా శాతం రావడం లేదని కొనుగోలు చేయలేదు. బస్తాలు లేవని ఒకరోజు చెప్పారు, లేబర్ లేరని ఇంకో రోజు చెప్పారు. లారిలు రావడం లేదని మరోరోజు చెప్పారు. వడ్లలో తరుగు ఉందని మరోసారి కాలయాపన చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలకు రైతులు ఎంతో నష్టపోయారని, కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కూడా వర్షాలకు తడిసిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే వడ్లను షరతులు, కొర్రీలు లేకుండా కొనాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు మాత్రం బస్తాలు రాలేదని, తేమ శాతం రాలేదని, లేబర్ రాలేదని, లారీలు రాలేదని వివిధ కారణాలు తెలుపుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వడ్ల కొనుగోలు ఆలస్యం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా

# ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సంబంధిత అధికారులను ఆదేశించారు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నీట్ 2025 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

# మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్ల పథకం

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి .. ఉచిత బస్సు ప్రయాణానికి ప్రతి నెల 330 కోట్లు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్రంలో మహిళల పేరు మీదనే ఇంద్ర ఇండ్లు మంజూరు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆమనగల్లు మున్సిపాలిటీ మండల పరిధిలోని 49 మంది లబ్దిదారులకు అధికారులతో కలిసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత బస్సు ప్రయాణానికి ప్రతి నెల 330 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తున్నట్టు, కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు 18 కొత్త బస్సులను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అర్హులైన పేదలందరికీ ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్, మాజీ వైస్ ఎంపీపీ విజయ్ అనిత, నాయకులు గుర్రం కేశవులు, అప్పం శ్రీనివాసులు, ఎగిరి శెట్టి సత్యం, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ నాయక్, బాబా, ఫరీద్, మహేష్, విజేందర్, ఇమాన్ తదితరులు పాల్గొన్నారు.



## వడగళ్లతో పంట నష్టపోయిన

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలి

### సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి ఈదురు గాలులు, వడగళ్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. శనివారం కడ్తాల్ మండలంలోని ఏక్వాయిపల్లి, మద్రిపల్లి, ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఏక్వాయిపల్లి గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, చరికొండ మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహ రైతులు వీరయ్య, బిక్షపతి, నర్సింహ, యాదయ్య, బాలయ్య, కృష్ణయ్య నాయకులు నర్సింహ, జంగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే నీట్ పరీక్ష

## జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు

### హాజరు కానున్న 1659 మంది అభ్యర్థులు

**ఆదిలాబాద్ మహా :** ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు అధికారులు తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.జిల్లాలో 7 కేంద్రాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ తో కలసి ఆయన పరిశీలించారు. జిల్లాలో మొత్తం 1659 మంది పరీక్షకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకనుగుణంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, అత్యవసర సమయాలలో ఏ.ఎన్.ఎం బృందాలను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. చీటీలు, పెన్ లేదా పెన్సిల్ బాక్సులు, పర్సు, కాలిక్యులేటర్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్‌లు, ఎరేజర్, మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్‌లు, మైక్రోఫోన్, పేజర్, కమ్యూనికేషన్ పరికరాలు.వాలెట్, గాగుల్స్, హ్యాండ్‌బ్యాగ్‌లు, బెల్ట్, క్యాప్ ,రిస్ట్ వాచ్, బ్రాస్‌లెట్, కెమెరా , ఆభరణాలు లోహ వస్తువులు.ఆహార పదార్థాలు ,వాటర్ బాటిల్ లాంటి వస్తువులు లోనికి అనుమతించబడవన్నారు. నిబంధనలు అతిక్రమించిన అభ్యర్థుల పై తగు చర్యలు తీసుకోబడుతాయన్నారు.



# ఉరి వేసుకుని ఎరువుల వ్యాపారి ఆత్మహత్య

## కాటారం సబ్ డివిజన్‌లో సంచలనంగా మారిన సంఘటన

**కాటారం, మహా :** కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శనివారం ఎరువుల వ్యాపారి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనంగా మారింది.ఈ ప్రాంతంలో ఒక వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడడం ఇదే మొదటిసారి కావడంతో సంచలనం సృష్టిస్తోంది. కాటారం మండలంలోని చిదినేపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీనివాస పల్లె గ్రామానికి చెందిన మార్క రాజేందర్ శనివారం మధ్యాహ్నం మహాదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయాలకు ఎదురుగా గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మార్క రాజేందర్ కొన్నేళ్లుగా కాటారం మండల కేంద్రం గారెపల్లి గ్రామంలో ఎరువులు,పురుగు మందుల వ్యాపారం దుకాణం ఉంది. ఈ వ్యాపారంలో కంపెనీలు రాజేందర్ కు రాజేందర్ రైతులకు పెట్టుబడులు పెడతారు. ఏడాది మిర్చి పంట వేశారు. రైతులకు పెట్టిన అప్పుల పెట్టుబడి సకాలంలో వసూలు కాకపోవడం కంపెనీలకు చెల్లించాల్సిన బకాయి ఉండడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజేందర్ వ్యాపారంతో పాటు అయ్యప్ప, ఆంజనేయస్వామి దీక్షలు చేపడుతూ దైవారాధన లో ఉంటూ, అందరికీ ధైర్యం చెప్పేవాడని, అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడడం ఊహించలేని సంఘటనని రైతులు ప్రజలు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. రాజేంద్ర ఆత్మహత్య ఈ ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దంపు యార్డుకు తరలిస్తున్న చెత్త వాహనాలను

# అడ్డుకున్న వరసిద్ధి కాలనీవాసులు

### డంపు యార్డ్ హటావో... కోతి రాంపూర్ బచావో నినాదంతో ఆందోళన

### డంపు యార్డ్ సమస్య పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తాం






**కరీంనగర్, మహా:** డంపు యార్డ్ హటావో , కోతి రాంపూర్ బచావో నినాదంతో స్థానిక వరసిద్ధి కాలనీ ప్రజలు , నాయకులు శనివారం రోజున రోడ్డెక్కి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు వరసిద్ధి నగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి , డంప్ యార్డ్ వద్ద చెత్త తరలింపు వాహనాలను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వరసిద్ధి కాలనీ వాసులు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో డంపు యార్డ్ వద్ద నిత్యం మంటలు చెలరేగుతున్నాయని, దట్టమైన పొగతో స్థానిక చుట్టుపక్కల ప్రజలు, కాలనీవాసులు చాలా ఇబ్బందులనుఎదుర్కొంటున్నామని తెలిపారు. సరిగా ఊపిరి తీసుకోలేక అనేకమంది అస్వస్థత గురవుతున్నారని, ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధుల తో అనారోగ్య బారిన పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో పిల్లలు బయటికి వచ్చే పరిస్థితి లేదని , పొగతో లేని వ్యాధుల బారిన పిల్లలు పడితే వారి భవిష్యత్తు ఏమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపు యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం, అధికారులు , ప్రజా ప్రతినిధులు తక్షణం చర్యలు తీసుకోకపోతే , కోతి రాంపూర్ చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలు, వివిధ పార్టీల నేతల తో డంపు యార్డ్ సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి తగిన కార్యాచరణతో ఆందోళన, పోరాట కార్యక్రమాలను ఉదృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మహా:** ఈ నెల 4వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం ఎల్ఎండి కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 2975 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లను, ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును మరోసారి పర్యవేక్షించాలని నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రశ్న, జవాబు పత్రాల తరలింపులో పటిష్ట బందోబస్తు, పకడ్బందీ నిఘా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం 08782997247 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.








# లాంచ్‌కు సిద్ధమవుతున్న కార్లు ఇవే.. వివరాలు

2025 ప్రారంభం నుంచి అనేక వాహన తయారీ సంస్థలు దేశీయ మార్కెట్లో కొత్త కార్లు, అప్డేటెడ్ కార్లను లాంచ్ చేస్తూనే ఉన్నాయి. కాగా ఈ నెలలో (2025 మే) వోక్స్‌వ్యాగన్, కియా, ఎంజీ మోటార్ వంటి కంపెనీలు తమ కార్లను పరిచయం చేయడానికి సిద్ధమయ్యాయి. ఈ కథనంలో త్వరలో మార్కెట్లో లాంచ్ కానున్న కార్లను గురించి తెలుసుకుందాం.

### కియా క్లావిస్

ఈ నెలలో ఇండియన్ మార్కెట్లో లాంచ్ కానున్న కార్ల జాబితాలో కియా క్లావిస్ ఒకటి. ఇది అప్డేటెడ్ కియా కారెన్స్ అని తెలుస్తోంది. అయితే క్లావిస్ కొత్త డిజైన్, అప్డేటెడ్ ఇంటీరియర్ ఫీచర్స్ పొందనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఎల్ఈడీ హెడ్‌లైట్, డేటైమ్ రన్నింగ్ లైట్‌లు అన్నీ కూడా అప్డేట్ అయ్యాయని సమాచారం. రియర్ బంపర్‌లు, కొత్త అల్లాయ్ వీల్ డిజైన్ అన్నీ కూడా కారెన్స్ కంటే భిన్నంగా ఉంటాయి. ఇంటీరియర్ ఫీచర్స్ గురించి అధికారిక సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. అంతే కాకుండా ఇది మూడు ఇంజిన్ ఎంపికలతో రానున్నట్లు తెలుస్తోంది.

### ఎంజీ విండ్సర్ (50 కిలోవాట్ బ్యాటరీ)

ప్రస్తుతం 39 కిలోవాట్ ప్యాక్ కలిగిన ఎంజీ విండ్సర్ కారు.. ఈ నెలలో 50 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌తో లాంచ్ కానుంది. ఇది 460 కిమీ రేంజ్ అందిస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న 39 కిలోవాట్ ప్యాక్ 332 కిమీ రేంజ్ అందిస్తుంది. రాబోయే ఎంజీ విండ్సర్ డిజైన్, ఫీచర్స్ స్టాండర్డ్ మోడల్ మాదిరిగానే ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ మోటారు విషయంలో స్పష్టత రావడం లేదు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడవుతాయి.

### ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్ జీటీఐ

గ్లోబల్ మార్కెట్లో అమ్ముడవుతున్న.. ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్ జీటీఐ ఈ నెలలోనే ఇండియన్ మార్కెట్లో లాంచ్ కానుంది. ఇది సొగసైన ఎల్ఈడీ లైట్ సిగ్నేచర్, జీటీఐ బ్యాడ్జింగ్, హనీ కూంబ్ గ్రిల్, వెనుక భాగంలో డిఫ్యూజర్, రిఫ్రెష్డ్ టెయిల్‌లైట్ మొదలైనవి ఉన్నాయి. 18 ఇంచెస్ అల్లాయ్ వీల్స్, డ్యూయల్ ఎగ్జాస్ట్ సిస్టమ్, టెయిల్‌గేట్‌పై GTI బ్యాడ్జ్‌లు కనిపిస్తాయి. అప్డేటెడ్ డిజైన్, ఫీచర్స్ కలిగిన ఈ కారులో 2.0 లీటర్ ఫోర్ సిలిండర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 265 హార్స్ పవర్, 370 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 7 స్పీడ్ డ్యూయల్‌క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో లభిస్తుంది.

### టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్

**2020లో ప్రారంభమైన టాటా ఆల్ట్రోజ్ త్వరలో ఫేస్‌లిఫ్ట్ రూపంలో మార్కెట్లో లాంచ్ కానుంది. ఇది కొత్త ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, రీపోజిషన్ డీఆర్ఎల్, అప్డేటెడ్ ఫ్రంట్ ఎండ్ వంటి వాటితో పాటు.. కొత్త అల్లాయ్ వీల్స్ కనిపిస్తాయి. ఈ కారులో ముఖ్యమైన అప్డేట్ ఏమిటంటే టాటా లోగోతో కూడిన రెండు-స్పోక్ స్టీరింగ్ వీల్. ఇది కాకుండా.. పెద్ద టచ్‌స్క్రీన్, అప్డేటెడ్ డాష్‌బోర్డ్, ఏసీ కంట్రోల్స్,, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 360-డిగ్రీల కెమెరా, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో & ఆపిల్ కార్‌ప్లే కూడా ఇందులో ఉండనున్నాయి.**



## కొత్త రిసార్ట్‌లను ప్రారంభించిన క్లబ్ మహీంద్రా

మహీంద్రా హాలిడేస్ & రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్లో ప్రధాన బ్రాండ్ అయిన 'క్లబ్ మహీంద్రా' దాని పోర్ట్‌ఫోలియోలో మూడు కొత్త రిసార్ట్‌లను జోడించినట్లు ప్రకటించింది. బ్రాండ్ విస్తరణలో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోకి కూడా ప్రవేశించింది. అంతే కాకుండా.. బ్రాండ్ వియత్నాంలోని సైగాన్ ప్రాంతం.. అబుదాబిలో కూడా తన ఉనికిని బలోపేతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరిలోని దిండి ఆర్వీఆర్.. అద్భుతమైన నదీతీర రిట్రీట్ గంభీరమైన గోదావరి నది వెంబడి ఉంది. పచ్చని కొబ్బరి తోటలు, సుందరమైన బ్యాక్ వాటర్‌లతో చుట్టుముట్టబడిన ఈ రిసార్ట్, కుటుంబం & స్నేహితులతో కాలం గడపడానికి అనువైన ప్రదేశం. ఈ రిసార్ట్‌లో 100 గదులు ఉన్నాయి. మొదటి దశలో 50 గదులు ప్రారంభమవుతాయి. మిగిలిన 50 గదులు ఈ ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం నాటికి ప్రారంభమవుతాయని సమాచారం.

## ప్రపంచంలో పే..ద్ద బ్యాంకులు ఇవే..

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మూలం బ్యాంకులే. ఆర్థిక పరమైన పరిణామాలన్నీ బ్యాంకుల ద్వారానే జరుగుతాయి. అప్పు కావాలన్నా.. సంపాదించిన సొమ్ము దాచుకోవాలన్నా అన్నింటికీ బ్యాంకులే ఆధారం. ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను నిర్వహించే సంస్థలతో ప్రపంచ బ్యాంకింగ్ పరిశ్రమ ఆధిపత్య ఉనికిని కొనసాగిస్తోంది. స్టాటిస్టా నివేదిక ప్రకారం 2025 నాటికి ఈ రంగం నికర వడ్డీ ఆదాయం 8.94 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అమెరికాకు చెందిన జేపీ మోర్గాన్ ఛేజ్ ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు. మొత్తం ఆస్తుల పరంగా ఇది అమెరికాలో అతిపెద్ద బ్యాంకు. ఈ ర్యాంకింగ్స్ లో అమెరికన్ బ్యాంకులు ఆధిపత్యం కొనసాగిస్తుండగా, చైనా బ్యాంకులు టాప్ టెన్ లో నాలుగింటిని ఆక్రమించాయి. ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా (ఐసీబీసీ) ఆసియాలోనే అతిపెద్దదిగా అవతరించింది.

**టాప్ 10లో భారతీయ బ్యాంకు**

మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా టాప్ 10 బ్యాంకులలో ఓ భారతీయ బ్యాంకు కూడా చోటు దక్కించుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్‌తో విలీనం తరువాత భారత్‌కు చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ భారతదేశంలో అతిపెద్ద బ్యాంకుగా, ప్రపంచవ్యాప్తంగా పదో అతిపెద్ద బ్యాంకుగా మారింది. 2025 మే 2 నాటికి




ఇది 184.44 బిలియన్ డాలర్లు (రూ.1,553,706 కోట్లు) మార్కెట్ క్యాప్ కలిగి ఉంది.

**టాప్ 10 అతిపెద్ద బ్యాంకులు.. వాటి మార్కెట్ క్యాప్**

1. జెపి మోర్గాన్ ఛేజ్ రూ.57,80,495 కోట్లు
2. ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా (ఐసీబీసీ) రూ.2,696,421 కోట్లు
3. బ్యాంక్ ఆఫ్ అమెరికా రూ.2,549,084 కోట్లు
4. అగ్రికల్చరల్ బ్యాంక్ ఆఫ్ చైనా రూ.2,163,540 కోట్లు
5. వెల్స్ ఫార్గో రూ.1,968,702 కోట్లు
6. చైనా కన్స్ట్రక్షన్ బ్యాంక్ (సీసీబీ) రూ.1,824,265 కోట్లు
7. బ్యాంక్ ఆఫ్ చైనా రూ.1,745,070 కోట్లు
8. హెచ్.ఎస్.బి.సి. రూ.1,660,165 కోట్లు
9. మోర్గాన్ స్టాన్లీ రూ.1,580,581 కోట్లు
10. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.1,553,706 కోట్లు

## వంట గది ఆహ్లాదం

### చిమ్నీ పాత్ర కీలకం

ఇంటిలో వంట గది ప్రత్యేకతే వేరు. కుటుంబ సభ్యుల ఆనందం, ఆరోగ్యంలో కిచెన్ కీలకమైంది. వంట ఏదైనా సరే ఘాటు వాసన, పొగ ఇల్లంతా వ్యాపించి ఉక్కిరి బిక్కిరి చేస్తాయి. అందుకే వంట గదిలో చిమ్నీల ఏర్పాటు అనివార్యమైపోయింది. దీంతో ఇంటిలో ఘాటు వాసనలు వ్యాపించకపోవడమే కాకుండా చమురు, జిడ్డు మరకలు గోడలు మసకబారకుండా శుభ్రంగా ఉంటాయి.

**చిమ్నీ రకాలు బోలెడు**

**వాల్ మౌంటెడ్:** స్టౌ గోడకు ఆనుకొని ఉంటే వాల్‌మౌంటెడ్ చిమ్నీ ఏర్పాటు చేసుకోవచ్చు. వీటిని గోడలకు అమర్చడం వల్ల నేరుగా పొగ, ఘాటు వాసనలను సంగ్రహించుకోవడంలో బాగా పనిచేస్తాయి.

**ఇన్‌బిల్ట్:** కిచెన్ క్యాబినెట్ లేదా గోడలో ఇన్‌బిల్ట్ చిమ్నీ కలిసిపోతుంది. ఘాటైన వాసనలు పీల్చే శక్తివంతమైన వ్యవస్థగా పనిచేస్తుంది.

**టెలిస్కోపిక్:** ఈ రకం పైకప్పులలో ఇమిడిపోతాయి. వంట చేసేటప్పుడు చిమ్నీని పొడిగించుకోవచ్చు కూడా. చిన్న వంటగదిలో ఉపయోగపడతాయి.

**కార్నర్:** స్థలం తక్కువగా ఉండే వంట గదిలో ఓ మూలన వినియోగిస్తారు.

**డక్ట్‌లెస్:** గొట్టాలను అమర్చడానికి వీలులేని వంట గదిల్లో వినియోగిస్తారు. ఇవి గాలిని వెలుపలికి వదలకుండా వాటిలో ఉండే ఫిల్టర్స్ పొగ, ఆవిరి, చమురును పీల్చుకొని శుద్ధి చేస్తాయి.

**కన్వర్టిబుల్:** డక్టెడ్, డక్ట్‌లెస్ చిమ్నీలుగా మార్చుకునే అవకాశం ఉండేవే కన్వర్టిబుల్. దీన్ని వంట గదికి అనుగుణంగా మార్చుకునే వీలుంటుంది.

**స్టాంటెండ్:** కుక్‌టాప్ వద్ద వాలుగా ఉండే ఈ చిమ్నీ విలాసవంతంగా కనిపిస్తుంది. టెక్నీషియన్స్ ద్వారా శుభ్రం చేయించుకోవాల్సి ఉంటుంది. బయటకు కనిపించకుండా సీలింగ్ మౌంటెడ్‌లో అమరుస్తారు.

**ఐలాండ్:** స్టౌ వేదిక ద్వీపంలా, కిటికీల చెంత స్టౌలు ఉంటే ఐలాండ్ లేదా సీలింగ్ మౌంటెడ్ చిమ్నీలను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఇవి గోడల నుంచి దూరంగా ఉండటం వల్ల మరింతగా వాసనలు, పొగను సంగ్రహిస్తాయి.



# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL



## భారత్‌తో దాయాది యుద్ధం

### బలం కోసం పాక్ ప్రధాని కొత్త ఎత్తులు!

**ఇస్లామాబాద్:** పహల్గాం ఉగ్ర దాడిలో కారణంగా ఈ పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా, పాక్ ఆర్మీ సైనికులు ఈ ఘటనలో భాగం కావడంతో దాయాదిపై దాడులకు భారత్ ప్లాన్ చేస్తోంది. సరిహద్దుల్లో పాక్ కవ్వింపు చర్యలకు చెక్ పెడుతూ.. ఎప్పటికప్పుడు భారత్ బలగాలు యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. దీంతో, భారత్ చర్యలపై భయంతో వణికిపోతున్న పాక్.. రక్షణ కోసం ప్రయత్నాలు చేస్తోంది. గల్ఫ్ దేశాలతో పాక్ ప్రధాని మంతనాలు జరుపుతున్నారు. వివరాల ప్రకారం.. పహల్గాం ఘటన తర్వాత పాకిస్తాన్‌కు భారత్ భయం పట్టుకుంది. భారత్ ఎప్పుడు, ఎలా దాడి చేస్తుందో తెలియక భయంతో వణికిపోతోంది. మరోవైపు.. దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. అనేక దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయి. భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మద్దతు ఇస్తామని అగ్రరాజ్యం అమెరికా సైతం చేతులు కలిపింది. దీంతో, పాకిస్తాన్‌కు మరింత ఆందోళన పెరిగింది. ఈ నేపథ్యంలో పాక్ సర్కార్.. ప్రపంచ దేశాల సాయం చేతులు చాస్తోంది. సాయం చేయాలని పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ మంతనాలు జరుపుతున్నారు.

**నేతలతో పాక్ ప్రధాని చర్చలు..**

తాజాగా ప్రధాని షహబాజ్ షరీఫ్.. ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రస్‌తో మాట్లాడి రెండు దేశాల మధ్య ఘర్షణను తగ్గించాలని కోరారు. ఉద్రిక్తతలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, భారత్‌పై ఒత్తిడి తీసుకురావాలని అరేబియా, యూఏఈతో సహా ఇతర గల్ఫ్ దేశాధినేతలతో భేటీ అయ్యారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయబారి హమద్ ఒబైద్ ఇబ్రహీం అల్ జాబీతో పాక్ ప్రధాని సమావేశమయ్యారు. కువైట్ రాయబారి నాసర్ రెహ్మాన్ జాసన్‌ను కూడా పాక్ ప్రధాని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పాక్ పీఎంఓ ఓ ప్రకటనలో.. పాకిస్తాన్‌లోని సౌదీ రాయబారి నవాఫ్ బిన్ సయిద్ అల్ మాలికితో షహబాబ్ సమావేశమైన ఫొటోను విడుదల చేసింది. ఈ సందర్భంగా దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వం కోసం పాకిస్తాన్ కృషి చేస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారని తెలిపింది. ఇదిలా ఉండగా.. భారత్ దాడుల నేపథ్యంలో పాకిస్తాన్ ఇప్పటికే చైనా, రష్యాలను అభ్యర్థించింది. ఈ దాడిపై నిష్పక్షపాత విచారణకు సహకరిస్తామని పాక్ చెప్పుకొచ్చింది.

**పాక్‌కు మద్దతిచ్చే దేశాలు ఇవే..**

ఇక, పాకిస్తాన్‌పై భారత్ దాడులు చేస్తే.. దాయాది కొన్ని దేశాలు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. చైనా, టర్కీ, అజర్‌బైజాన్, బంగ్లాదేశ్, కొన్ని ముస్లిం లీగ్ దేశాలు పాక్‌కు అండగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. కశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు టర్కీ సైతం మద్దతు తెలిపింది. ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ కు మద్దతుగా పలుమార్లు టర్కీ నిలిచింది. భారత్‌తో వైరం కారణంగా చైనా.. పాక్‌కు అండగా ఉండనుంది. ప్రస్తుతం భారతదేశంలో అంతగా సఖ్యతలేని బంగ్లాదేశ్ కూడా పాక్‌కు మద్దతుగా నిలిచి అవకాశం కనిపిస్తున్నట్లు అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంలో భాగంగా అక్కడ మారిన ప్రభుత్వం భారత్ కు అనుకూలంగా లేదు. కనుక ఈ దాయాది దేశం కూడా మనకు వ్యతిరేకంగా నిలిచి అవకాశం ఉంటుంది.





## అదృష్టమంటే ఇదే..

### విహార యాత్ర వెళ్తే 2.87 కోట్ల నిధి సొంతం!

ఇంట్లో బోర్ కొడుతుంది బ్రో.. ఎక్కడికైనా బయటకు వెళ్దామా?.. అంటూ సరదాగా విహారయాత్రకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులకు జాక్‌పాట్ తగిలింది. అనుకోకుండా నక్క తోక తొక్కవురా బాబు.. అని సామెత అంటారు కదా.. అలాంటి రేంజ్‌తో వారిద్దరీకి 2.87 కోట్ల నిధి దొరికింది. ఈ ఆసక్తికర ఘటన చెక్ రిపబ్లిక్ (Czech Republic) దేశంలో చోటుచేసుకుంది. ఈ జాక్‌పాట్ నిధికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

చెక్ రిపబ్లిక్‌లో ఇద్దరు వ్యక్తులు హైకింగ్ చేసుకుంటూ ఈశాన్య పోడ్క్రోనోసి పర్వతాలలోని అడవిలోకి వెళ్లారు. ఇలా వారు కొంత దూరం నడుచుకుంటూ వెళ్లిన తర్వాత.. ఒకానొక ప్రదేశంలో తమ కాళ్ల కింద ఏదో ఉందని అనిపించింది. గట్టిగా అడుగులు వేయడంతో శబ్ధం వచ్చింది. దీంతో, అక్కడ కొంత భూమి పొరను తీసి చూడగానే వారిని నిధి కనిపించింది. దానిలో 598 బంగారు నాణేలు, ఆభరణాలు, పొగాకు సంచులు కనిపించడంతో పర్యాటకులు ఆశ్చర్యపోయారు. అనంతరం, వాటిని ఈస్ట్ బోహేమియా మ్యూజియం స్వాధీనం చేసుకుంది. ఈ నిధి ఫిబ్రవరిలోనే దొరికినా.. మ్యూజియం అధికారులు తాజాగా ఈ విషయం వెల్లడించారు. మ్యూజియం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నిధిలో దొరికిన వాటి విలువ సుమారు రూ.2.87 కోట్లు($340,000) ఉంటుందని అంచనా వేశారు. తాజాగా వాటి బరువు సుమారు 15 పౌండ్లు ఉంటుందని పేర్కొంది. అయితే, నిధిలో దొరికిన బంగారు నాణేలు 100 సంవత్సరాల క్రితం 1808 నుంచి 19వ శతాబ్దం ప్రారంభం నాటివని తెలిపారు. ఈ నిధిని 1921 కాలంలో దాచిపెట్టి ఉంటారని అన్నారు. ఇక, ఫ్రాన్స్, బెల్జియం, ఒట్టోమన్ సామ్రాజ్యం, ఓల్డ్ ఆస్ట్రియాహంగేరీ నుంచి వచ్చిన కరెన్సీ కూడా ఈ నిధిలో ఉంది. ఇదిలా ఉండగా.. నాణేలపై ఉన్న చిన్న గుర్తులు 1918 1992 వరకు ఉన్న పూర్వ యుగోస్లేవియాలో ముద్రించి ఉంటారని స్థానిక మీడియా పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం ముగింపులో నాజీలు రష్యన్ దళాలను బహిష్కరించినప్పుడు ముందుకు వస్తున్న రష్యన్ దళాల నుండి వెనక్కి తగ్గడం వల్ల ఈ నిధిని దాచి ఉంటారని అక్కడి ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే, పర్వతం వైపున నిధి ఎలా పాతిపెట్టబడిందో గుర్తించడానికి ప్రయత్నిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. దర్యాప్తు కొనసాగుతున్నప్పుడు 'చెక్' దేశ చట్టాన్ని అనుసరించి పర్యాటకులు ఇద్దరికీ మొత్తం విలువలో దాదాపు 10 శాతం పొందే అవకాశం ఉన్నట్టు చెప్పుకొచ్చారు. మరోవైపు.. విలువైన వస్తువులను భూమిలో నిధుల రూపంలో నిల్వ చేయడాన్ని పూర్వకాలంలో డిపోలు అని పిలిచే ఆచారం స్థానికంగా ఉన్నట్టు ప్రజలు చెబుతున్నారు.




## మరింత అగ్గి రాజేసేలా.. పాక్ మంత్రి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు

తీరుమార్చుకోని పాకిస్థాన్ మరోసారి బెదిరింపులకు దిగింది. సింధూ జలాలను మళ్లించే ఏ నిర్మాణమైనా పేల్చేస్తామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మాట్లాడిన పాక్ రక్షణ మంత్రి.. సింధూ జలాలను మళ్లించేందుకు భారత్ ఏ నిర్మాణం చేపట్టినా ధ్వంసం చేస్తామంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. పాక్ నేత చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య మరింత అగ్గిని రాజేస్తున్నాయి. తాజాగా పాకిస్థాన్ ఓడలపై భారత్ నిషేధం విధించింది. పాకిస్థాన్ జెండా ఉన్న ఏ ఓడ కూడా భారత జలాలలోకి, పోర్టుల్లోకి ప్రవేశించకూడదని స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌పై కఠిన వైఖరి అవలంబిస్తోంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలే తీసుకుంటోంది. అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేసింది. పాక్ నుంచి వాయు, ఉపరితల మార్గాల్లో వచ్చే మెయిల్స్, పార్సిళ్లపై ఆంక్షలు విధించింది. కాగా, భారత్‌లో ఉన్న పాక్ జాతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలంటూ వీసాలను కూడా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తో 1960లో కుదిరిన సింధు జలాల నదీ ఒప్పందం నిలిపివేత నేపథ్యంతో భారత్‌ను ఉద్దేశించి పలువురు పాక్ నేతలు అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు.





# రూ.4.5 కోట్లు, రూ.75 లక్షలు..

## బాలీవుడ్ తారల వస్త్రధారణ ఖరీదు

బాలీవుడ్ సినిమాలు అంటేనే రిచ్‌నెస్‌కి కేరాఫ్ అన్నట్టుగా ఉంటాయి. ప్రేక్షకుల్ని మెప్పించడానికి ఎన్ని వ్యయ ప్రయాసలకైనా సరే రెడీ అన్నట్టుగా ఉండే బాలీవుడ్ నిర్మాతలు, కేవలం హీరో, హీరోయిన్ల దుస్తుల కోసం రూ.లక్షల నుంచి రూ.కోట్ల దాకా ఖర్చు చేస్తున్నారు. గత కొంత కాలంగా పలు బాలీవుడ్ చిత్రాల్లో తారలు ధరించిన అత్యంత ఖరీదైన దుస్తుల వివరాలివే... షారూఖ్ ఖాన్ నటించిన వన్ సినిమాలో ఆయన ధరించిన రోబో పాత్రకు తగినట్టుగా రోబోటిక్ వస్త్రధారణలో కనిపిస్తారు. సినిమాలో ఈ గెటప్ చాలా కీలకం కావడంతో దీని కోసం రూ.4.5 కోట్లను నిర్మాతలు ఖర్చు పెట్టారట. ఇప్పటి దాకా అత్యధిక వ్యయం చేసిన కాస్ట్యూమ్ ఇదేనని చెప్పొచ్చు. ఈ కాస్ట్యూమ్ డిజైనింగ్‌లో టాప్ డిజైనర్ మనీష్‌మల్హోత్రాతో పాటు విదేశీ డిజైనర్లు రాబర్ట్ లీవర్ వంటివాళ్లు కూడా పాలు పంచుకున్నారు.

- రాధా నాచేగీ అనే పాట కోసం నటి సోనాక్షి సిన్హా అత్యంత ఖరీదైన దుస్తులు ధరించిన ఘనత దక్కించుకుంది. తేవార్ సినిమాలోని ఓ పాట కోసం రూపొందించిన డ్రెస్ విలువ ఏకంగా రూ.75లక్షలని సమాచారం.
- సింగ్ ఈజ్ బ్లింగ్‌లో హీరో అక్షయ్ కుమార్ ధరించిన టర్బాన్ పూర్తిగా స్వచ్ఛమైన ప్లెయిన్ గోల్డ్‌తో తయారు చేశారు. దీని ఖరీదు రూ.65లక్షలు పైనే ఉంటుందట. టర్బాన్ ధరించడాన్ని బాలీవుడ్‌లో ట్రెండ్‌గా మార్చింది ఈ సినిమా.
- బాజీరావ్ మస్తానీ సినిమాలో చారిత్రక వస్త్ర వైభవాన్ని తెరపై ఆవిష్కరించడానికి డిజైనర్ అంజుమోన్ స్వయంగా చేతితో డిజైన్ చేయగా, దీపిక పదుకునే ధరించిన దుస్తులకు రూ.50లక్షలకు పైనే ఖర్చు అయినట్టు తెలుస్తోంది. ఈ డ్రెస్ ఎంబ్రాయిడరీ వర్క్ మొత్తం అచ్చంగా బంగారంతో చేయడం విశేషం.
- కంబక్త్ ఇష్క్ సినిమాలో కరీనా కపూర్ ధరించిన సెక్విన్ మినీ డ్రెస్ ను పారిస్ నుంచి తెప్పించారట. అందుకోసం రూ. 8లక్షలు ఖర్చు పెట్టారు. టైటిల్ సాంగ్‌లో ఈ డ్రెస్ ధరించి మెరిసిన కరీనా..కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను సృష్టించింది.
- జోధా అక్బర్‌లో మొఘల్ దర్పాన్ని ఒలికించేలా హృతిక్ రోషన్ దుస్తుల్ని డిజైన్ చేయడం కోసం దాదాపుగా 18నెలల పాటు డిజైనర్ నీతాలుల్లా శ్రమించారు. అందులో ఒక కాస్ట్యూమ్ కోసం అత్యధికంగా రూ.12లక్షలు ఖర్చు పెట్టారు. ఇదే సినిమాలో ఐశ్వర్యారాయ్ అందంతో పాటు ఆమె వస్త్ర సోయగం కూడా ఇమిడిపోయేలా రూపొందిన ఐశ్వర్య దుస్తుల కోసం రూ.2లక్షలపైనే ఖర్చు చేశారు.
- మార్ డాలా అనే పాట దేవదాస్ సినిమాలో సూపర్‌హిట్. ఆ పాట లో జీవించిన బాలీవుడ్ స్టార్ మాధురీదీక్షిత్ ధరించిన రెడ్ కలర్ దుస్తులు కూడా అంతే హిట్. వీటి ఖరీదు రూ.15లక్షల పైమాటే.
- పద్మావతి సినిమా కోసం దీపిక పదుకునే ధరించిన లెహంగా ఏకంగా 30 కిలోల బరువు ఉంటుందట. పూర్తిగా కళాకృతులను ఇముడ్చుకున్న ఈ డ్రెస్... తయారీలో 200 మంది కళాకారులు పాలుపంచుకున్నారట. కిలోల కొద్దీ బంగారాన్ని వినియోగించిన ఈ దుస్తుల కోసం రూ.30లక్షలు ఖర్చు పెట్టారట.
- క్రిష్ 3 సినిమా లో కంగనా రనౌత్ ధరించిన దుస్తుల ఖరీదు రూ. కోటి రూపాయలట.. పారిస్ నుంచి ఒక్కోటి రూ.10లక్షల ఖరీదు లాటెక్స్ సూట్స్ ను తెప్పించారు. అలాంటివి 10 సూట్స్ ఈ సినిమాలో ఆమె ధరించింది.
- చారిత్రక యుద్ధాల నేపథ్యంలో తీసిన వీర్ సినిమాలో సల్మాన్ ఖాన్ వారియర్‌గా చూపించే డ్రెస్ ఖరీదు రూ.20లక్షలు. ఈ సినిమాలో యుద్ధవీరునిగా కనిపించే సమయంలో సల్మాన్ ధరించిన దుస్తుల్ని రాజస్థాన్‌కు చెందిన లెదర్ వర్క్ నిపుణులు తయారు చేశారు. ఒక్కోటి రూ.20లక్షల విలువైన అలాంటి 6 వారియర్ కాస్ట్యూమ్స్‌ను ఈ సినిమాలో సల్మాన్ ధరించాడు.




# హిట్3 బ్రేక్ ఈవెన్ మార్క్


## రెండు రోజుల్లోనే భారీ కలెక్షన్స్

'హిట్3: ది థర్డ్ కేస్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద హీరో నాని దుమ్మురేపుతున్నాడు. మొదటిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టి తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా ఈ చిత్రం నిలిచింది. రెండోరోజు కూడా హిట్3 మూవీ షాకింగ్ కలెక్షన్స్ రాబట్టింది. ఈమేరకు తాజాగా ఒక పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం మే 1న విడుదలైంది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించారు. హిట్3 సినిమా కేవలం రెండురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 62 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ డే రూ. 43 కోట్లు, సెకండ్ డే రూ. 19 కోట్లు రాబట్టినట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం వీకెండ్ సెలవలు ఉన్నాయి కాబట్టి ఆదివారం పూర్తి అయ్యే సరికి సులువుగా రూ. 100 కోట్లు సాధించే ఛాన్స్ ఉంటుందని అంటున్నారు. దానిని నిజం చేస్తూ.. ఈరోజు, రేపటికి ముందస్తు బుకింగ్‌లు జోరుగా జరుగుతున్నాయి. ఓవర్సీస్‌లో కూడా 1.5 మిలియన్ల డాలర్స్ దాటింది. ఇప్పటి వరకు నాని నటించిన 11 సినిమాలు మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరడం విశేషం. ఈ సినిమా వారంలోపే బ్రేక్ ఈవెన్ మార్క్‌ను అందుకుంటుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవలి తెలుగు సినిమా చరిత్రలో అత్యంత వేగంగా లాభాలను ఆర్జించిన వాటిలో హిట్3 ఒకటి.

# కొత్త రికార్డ్..

## మహేశ్ బాబు తర్వాత నానినే

హీరో నాని నుంచి లేటెస్ట్ గా 'హిట్ 3' సినిమా వచ్చింది. మే 01న రిలీజైన ఈ చిత్రానిక రెండు రోజుల్లోనే రూ.62 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు వచ్చాయి. మూవీపై కొందరికి నచ్చనప్పటికీ.. ఓవరాల్ గా మాత్రం థియేటర్లకు జనాలు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే నాని రెండు సరికొత్త రికార్డ్స్ సృష్టించాడు. గత కొన్నాళ్ల నుంచి తన ప్రతి సినిమాతో ఆకట్టుకుంటున్న నాని.. ఓవర్సీస్ అంటే విదేశాల్లోనూ తెలుగు ప్రేక్షకుల్ని ఫుల్ గా ఎంటర్‌టైన్ చేస్తున్నాడు. హిట్ 3తో వరసగా 11వ సారి మిలియన్ మార్క్ వసూళ్లు సాధించాడు. ఈ క్రమంలోనే మహేశ్ బాబు సరసన చేరాడు. ఇంతకు ముందు మహేశ్ ఈ ఘనత సాధించాడు. మరోవైపు 5 కంటే ఎక్కువగా 1.5 మిలియన్ డాలర్ వసూళ్లు సాధించిన హీరోగానూ నాని నిలిచాడు. ఈ లిస్టులో ఇంతకు ముందు మహేశ్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఉన్నారు. ఇప్పుడు నాని కూడా వాళ్లతో చేరిపోయాడు. నాని అందరూ మీడియం రేంజ్ హీరో అంటున్నారు గానీ ఓవర్సీస్ లో వసూళ్లు చూస్తుంటే స్టార్ హీరోలకు ఏ మాత్రం తగ్గట్లేదని అనిపిస్తుంది. హిట్ 3 విషయానికొస్తే.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కంటే వయలెన్స్ ఎక్కువుందనే టాక్ వస్తోంది. నాని కూడా ఈ విషయం ముందే చెప్పాడు. కాబట్టి ఈ తరహా రక్తపాతం సినిమాలు నచ్చేవాళ్లు హిట్ 3కి వెళ్తున్నారు. దీని తర్వాత అంటే త్వరలో 'ద ప్యారడైజ్' సెట్స్ లో నాని అడుగుపెట్టబోతున్నాడు. అనంతరం డైరెక్టర్ సుజీత్ తో ఓ మూవీ చేస్తాడు.



# క్రీడా వార్తలు SPORTS NEWS



# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లి.. ప్రపంచంలోనే తొలి ప్లేయర్‌గా

ఐపీఎల్2025లో టీమిండియా స్టార్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి పరుగుల వరద పారిస్తున్నాడు. ఈ ఏడాది సీజన్‌లో మరో హాఫ్ సెంచరీని కోహ్లి తన ఖాతాలో వేసుకున్నాడు. చిన్నస్వామి స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో కోహ్లి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో ఉన్నంతసేపు కింగ్ కోహ్లి బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 33 బంతుల్లోనే 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62 పరుగులు చేశాడు. ఈ క్రమంలో కోహ్లి పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.

**కోహ్లి సాధించిన రికార్డులు ఇవే..**

- ఐపీఎల్‌లో ఒక జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లి రికార్డులకెక్కాడు. కోహ్లి ఇప్పటివరకు సీఎస్‌కేపై 1146 పరుగులు చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం డేవిడ్ వార్నర్ పేరిట ఉండేది. వార్నర్ పంజాబ్ కింగ్స్‌పై 1134 పరుగులు చేశాడు. తాజా మ్యాచ్‌తో వార్నర్ రికార్డును కోహ్లి బ్రేక్ చేశాడు.
- అదేవిధంగా సీఎస్‌కేపై అత్యధిక ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు సాధించిన ప్లేయర్‌గా కోహ్లి నిలిచాడు. కోహ్లి ఇప్పటివరకు సీఎస్‌కేపై 10 సార్లు ఏభైకి పైగా పరుగులు సాధించాడు. ఇంతకుముందు ఈ రికార్డు శిఖర్ ధావన్ పేరిట ఉండేది. ధావన్ సీఎస్‌కేపై 9 సార్లు ఫిఫ్టీ ప్లస్ పరుగులు నమోదు చేశాడు.
- వరల్డ్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఒకే జట్టు తరపున 300 సిక్సర్లు కొట్టిన ఏకైక ప్లేయర్‌గా విరాట్ నిలిచాడు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున కోహ్లి 300సిక్స్‌లు బాదాడు. కోహ్లి తర్వాతి స్థానంలో క్రిస్ గేల్(263) ఉన్నాడు.
- టీ20 క్రికెట్‌లో ఒకే వేదికలో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా కోహ్లి నిలిచాడు. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో కోహ్లి 154 సిక్స్‌లు బాదాడు. ఇంతకుముందు ఈ రికార్డు యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉండేది. గేల్ కూడా చిన్నస్వామి స్టేడియంలో 151 కొట్టాడు.
- ఐపీఎల్‌లో 8500 పరుగుల మైలురాయిని అందుకున్న తొలి ప్లేయర్‌గా కోహ్లి రికార్డులెక్కాడు.



# ఉత్కంఠ పోరు

## ఆర్సీబీ థ్రిల్లింగ్ విక్టరీ

ఐపీఎల్2025లో చెన్నై సూపర్ కింగ్స్ ఓటముల పరంపర కొనసాగుతోంది. చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన ఉత్కంఠపోరులో 2 పరుగుల తేడాతో సీఎస్‌కే ఓటమి పాలైంది. 214 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై 5 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేయగల్గింది. ఆఖరి ఓవర్‌లో సీఎస్‌కే విజయానికి 15 పరుగులు అవసరమయ్యాయి. అయితే 20 ఓవర్ వేసిన యశ్ దయాల్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. తొలి రెండు బంతుల సింగిల్స్ ఇచ్చిన దయాల్.. మూడో బంతికి ధోనిని ఔట్ చేశాడు. ఆ తర్వాత నాలుగో బంతికి దయాల్ సిక్స్ ఇచ్చాడు. అంతకు తోడు ఆ బంతి నో బాల్ కావడంతో మ్యాచ్ సీఎస్‌కే వైపు మలుపు తిరిగింది. చివరి మూడు బంతుల్లో సీఎస్‌కే విజయానికి కేవలం 6 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. ఈ సమయంలో దయాల్ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చాడు. మూడు బంతుల్లో కేవలం మూడు పరుగులు మాత్రమే ఇచ్చాడు. సీఎస్‌కే బ్యాటర్లలో యువ ఆటగాడు అయూష్ మాత్రే(48 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 94) తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడితో పాటు రవీంద్ర జడేజా(77 నాటౌట్) రాణించాడు. సీఎస్‌కే ఓడిపోవడంతో వీరిద్దరి ఇన్నింగ్స్ వృథా అయిపోయాయి. ఆర్సీబీ బౌలర్లలో ఎంగిడీ మూడు వికెట్లు పడగొట్టగా.. దయాల్, పాండ్యా తలా వికెట్ సాధించారు.

## కోహ్లి, షెపర్డ్ మెరుపు ఇన్నింగ్స్‌లు

ఇక ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి(62) టాప్ స్కోరర్‌గా నిలవగా.. జాకబ్ బెతల్(55), రొమారియో షెపర్డ్(53) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. షెపర్డ్ కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు ఉన్నాయి. సీఎస్‌కే బౌలర్లలో పతిరాన మూడు వికెట్లు పడగొట్టగా.. కుర్రాన్, నూర్ అహ్మద్ తలా వికెట్ సాధించారు. ఈ విజయంతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.

# క్రికెట్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డు



ఐపీఎల్2025లో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ ఖలీల్ అహ్మద్ దారుణ ప్రదర్శన కనబరిచాడు. ఖలీల్ అహ్మద్‌ను ఆర్సీబీ బ్యాటర్లు ఊతికారేశాడు. తొలుత అతడిని జాకబ్ బెతల్ టార్గెట్ చేయగా.. ఆఖరిలో రొమరియో షెపర్డ్ చుక్కలు చూపించాడు. 19 ఓవర్ వేసిన ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో షెపర్డ్ 4 సిక్స్‌లు, 2 ఫోర్లు కొట్టి 33 పరుగులు పిండుకున్నాడు. ఖలీల్ ఓవరాల్‌గా 3 ఓవర్లు బౌలింగ్ చేసి ఏకంగా 65 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలో ఖలీల్ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌తో పాటు టీ20 క్రికెట్‌లో 3 ఓవర్లలోనే 65 పరుగులిచ్చిన బౌలర్‌గా చెత్త రికార్డు నెలకొల్పాడు. అదేవిధంగా ఐపీఎల్2025లో అత్యంత ఖరీదైన ఓవర్ వేసిన బౌలర్ కూడా అహ్మద్‌నే కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది.

ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి(62) టాప్ స్కోరర్‌గా నిలవగా.. జాకబ్ బెతల్(55), రొమారియో షెపర్డ్(53) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. షెపర్డ్ కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు ఉన్నాయి. సీఎస్‌కే బౌలర్లలో పతిరాన మూడు వికెట్లు పడగొట్టగా.. కుర్రాన్, నూర్ అహ్మద్ తలా వికెట్ సాధించారు.



# రొమారియో షెపర్డ్ విధ్వంసం..

## సెకెండ్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ

ఐపీఎల్2025లో చిన్నస్వామి స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్ రొమారియో షెపర్డ్ విధ్వంసం సృష్టించాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. సీఎస్‌కే బౌలర్లను ఊతికారేశాడు. ముఖ్యంగా సీఎస్‌కే బౌలర్ ఖలీల్ అహ్మద్‌కు చుక్కలు చూపించాడు. 19వ ఓవర్ వేసిన ఖలీల్ బౌలింగ్‌లో షెపర్డ్ 4 సిక్స్‌లు, రెండు ఫోర్లతో ఏకంగా 33 పరుగులు పిండుకున్నాడు. ఈ క్రమంలో కేవలం 14 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. తద్వారా ఐపీఎల్‌లో అత్యంతవేగంగా హాఫ్ సెంచరీ సాధించిన రెండో ప్లేయర్‌గా కేఎల్ రాహుల్, కమ్మిన్స్ సరసన షెపర్డ్ నిలిచాడు. రాహుల్, కమ్మిన్స్ కూడా 14 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు.ఈ ఫీట్ సాధించిన జాబితాలో యశస్వి జైశ్వాల్(13 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో షెపర్డ్ ఓవరాల్‌గా 6 సిక్స్‌లు, రెండు ఫోర్లతో 53 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అదేవిధంగా ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు బాదిన నాలుగో ప్లేయర్‌గా రొమారియో నిలిచాడు. అతడి విధ్వంసకర ఇన్నింగ్స్ ఫలితంగా ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com